ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
డిసెంబర్ 2, 2018

NAVEEN PRASAD
VISAKHAPATNAM
Cell · 9849070838



మాగ్నిఫిసెంట్ మేరీ

కథే హీరో..!

బాలీవుడ్ చిత్రాల్లో ఎక్కువగా హీరోయిజాన్ని చొప్పించేస్తుంటారు. ఒకప్పుడు హీరోల చుట్టూనే కథలు నడిచేవి. తారల హవా కొట్టొచ్చినట్టు కనిపించేది. కంటెంట్ దమ్ము లేకున్నా సినిమాలు వచ్చేసేవి. ఫైట్లు, డ్యాన్స్‌లు, డైలాగులు, మేనరిజమ్‌లతో లాక్కొచ్చేవారు. బడా ప్రొడక్షన్ చిత్రాల్లో ఈ హంగామా చాలా ఎక్కువ. ఇలా అభిమాన తారల కోసం చిత్రాలు చూసే క్రేజ్ చాలా కాలమే నడిచింది. భారీ సెట్టింగ్‌లు, విదేశీ ఫ్లేవర్లు, హీరోయిజం ఇలా ఎన్నున్నా ఇప్పటి ప్రేక్షకులు ఇట్టే ఒప్పుకోవడంలేదు. కథాబలం లేకుంటే అంతే సంగతి. అంటే.. ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ కొత్త పరిణామం, పరిణతికి చోటుదక్కింది. అదే మంచి కథలకు ప్రాణం పోస్తోంది. గతంలో మంచి కథావస్తువుతో ఎన్నో చిత్రాలు వచ్చినా హీరోయిజాన్ని బాగా హైలైట్ చేయడంతో కథ మరుగునపడేది. ఇప్పుడు మాత్రం పూర్తిస్థాయిలో కథకు ప్రాముఖ్యత పెరిగింది. 'మసాన్', 'అలీగఢ్' లాంటి చిత్రాల ద్వారా ఇది స్పష్టంగా తెలిసింది. ఆ తర్వాత, కంటెంట్‌కే ప్రాధాన్యమిచ్చిన చిత్రం 'న్యూటన్' ఆస్కార్ నామినేషన్స్ వరకు వెళ్లింది. 'బరేలీ కీ బర్ఫీ' మంచి కథతో ప్రేక్షకుల హృదయాల్ని హత్తుకుంది. 'రాజీ', 'గోల్డ్', 'పరమాణు', 'సుయీ ధాగా', 'అక్టోబర్', 'కేదార్‌నాథ్', 'అంధాదున్', 'ప్యాడ్‌మ్యాన్', 'హిచ్కీ', 'ధఢక్', 'స్త్రీ' సైతం కథాపరంగా ప్రేక్షకుల్ని అలరించాయి. మంచి కథతో వచ్చిన తక్కువ బడ్జెట్ చిత్రాలూ ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్నాయంటే ఇప్పటి కథకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో తెలుస్తోంది. ఈ మధ్య భారీ తారాగణంతో, దిగ్గజాలతో వచ్చిన కొన్ని చిత్రాలు అంతగా రాణించలేదు. కొత్త నటులైనా కథలో సత్తా ఉంటే భారీ హిట్‌లు కొడుతున్నాయి. సూపర్‌స్టార్‌ల కన్నా కథే సినిమాకు హీరో అవడం మంచి పరిణామమే కదా!









మాగ్నిఫిసెంట్ మేరీ..

అట్టమీది కథ..... 6

గాల్లోకి ఎగురుదామా!

ప్రత్యేకం..... 12

సన్నివేశమ్ - 2

మురువం

బాలనేస్తాలు - 17

సమతూకం

విజేత- 5

టీటీ..123...

పిల్లల సీరియల్ -18

దారి తప్పిన పిల్లవాడు

కథ - 14

అక్కడే..!

సుచిత్రం -24

మనలోని సంగీత నది

నవంబర్ 25 స్నేహ సంచికలో అట్టమీది కథగా.. 'వనం పిలుస్తోంది' చాలా బాగుంది. వనభోజనాల తంతు, హడావుడి కళ్లముందు సందడి చేశారు. 'వనంలో మనం' ఎలా ఉండాలో చెప్పడం హర్షణీయం. రకరకాల పండ్ల విశేషాలను అక్షరీకరించిన రచయితకు ధన్యవాదాలు. సుపరిచిత రచయిత్రి, అందించిన 'ఇవాళ నేను రేపు నువ్వు' కథ చాలా బాగుంది. 'మోహపు మబ్బు' కవితా కర్తకు అభినందనలు. 'అవని చిత్రం' హృద్యంగా ఆలోచింపజేసింది. 'విశేషంలో వందేళ్ల తోలు బొమ్మలను గుర్తుకు తెచ్చారు. 'వీళ్లను నమ్మొద్దు' రచన ఉపయుక్తకరం.

- నేమాన సుభాష్ చంద్రబోస్,
విశాఖపట్నం



ఎంతవరకు ఎందుకొరకు
వింత పరుగు అని అడక్కు
గమనమే నీ గమ్యమైతే
బాటలోనే బతుకు దొరుకు
ప్రశ్నలోనే బదులు ఉండే.. గురుతు పట్టే గుండెనడుగు
ప్రపంచం నీలో ఉన్నదని చెప్పేదాక ఆ నిజం తెలుసుకోవా
తెలిస్తే ప్రతి చోట.. నిను నువ్వే కలుసుకుని పలకరించుకోవా?
కనపడవెన్నెన్ని కెరటాలు.. కలగలిపి సముద్రమంటారు
అడగరు ఒక్కొక్క అల పేరు
మనకిలా ఎదురైన ప్రతివారు.. మనిషనే సంద్రాన కెరటాలు
పలకరే మనిషి అంటే ఎవరు..
సరిగా చూస్తున్నదా నీ మది
గదిలో నువ్వే కదా ఉన్నది
చుట్టూ అద్దాలలో విడి విడి రూపాలు నువ్వు కాదంటున్నది
నీ ఊపిరిలో లేదా.. గాలి వెలుతురు నీ చూపుల్లో లేదా..
మన్ను మిన్ను నీరు అన్నీ కలిపితే
నువ్వే కాదా, కాదా..!?

రచన : సిరివెన్నెల
గీతం : ఎంతవరకూ ఎందు కొరకూ
చిత్రం : గమ్యం

మరే ఇతర జంతువులతో లేని గొప్ప అనుబంధం మనిషికి కుక్కతో ముడిపడి ఉంది. ఆదిమకాలంలోనే మనిషికి ఆహారవేటకు, ఆవాసాల కాపలాకు తోడేళ్లజాతి జంతువుల్ని మచ్చిక చేసుకున్నారని పరిశోధకులు అంటారు. గుహల్లోని కుడ్య చిత్రాల ద్వారా ఈ విషయం తెలుస్తుంది. కానీ, సరిగ్గా ఏ కాలం నుంచి వేటకుక్కలకు మానవుడికి అనుబంధం మొదలైందనే విషయంలో ఓ లెక్క లేదు. ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. ఆధారాలు, ఆనవాళ్ల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే, ఈ స్నేహ సంబంధం ఎప్పుడు మొదలైందనేదాని గురించి ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఫ్రాన్సులోని చౌవేట్ గుహ ప్రపంచంలోని పురాతన కుడ్య చిత్రాల ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఈ పురాతన గుహ వెనుక భాగంలోని బంకమట్టిపై, రాతి యుగానికి చెందిన ఓ వేటకుక్కతో పాటు నడుస్తున్న పిల్లవాడి అడుగుజాడలను గుర్తించారు. వాటి డీఎన్ఏ విశ్లేషణ చేయగా ఆ ఆనవాళ్లు 26,000 సంవత్సరాల క్రితం నాటివని తేలింది. ఇదే ఇప్పటివరకు మనకు, జాగిలాలకు మధ్య ఉన్న అనుబంధానికి చెందిన పురాతన ఆనవాలు.

మరువం

సన్నివేశమ్

- అజై
95023 95077

మరువం, మల్లెపూల స్నేహ సుగంధపు రాతలేవో ఆమె అరచేతుల కదలికలతో గాల్లో విచ్చుకుంటున్నాయి. ఆమె వేళ్ల మధ్య దారం ఒక్కో అందపు దూరాన్ని దగ్గరిచేస్తూ ఏదో అద్భుతానికి ముడివేస్తోంది. దాదాపు మోచేతి వరకూ ఆమె వేసుకున్న గాజులు.. నిద్రను పాడుచేసి కొంటె కలల్ని మెలకువలోనే కనే సవ్వడిని చేస్తున్నాయి. పూలమ్మాయి వేళ్లనూ, చేతిగాజులనూ ఆ కుర్రాడు అలా చూస్తూ నిలబడిపోయాడు. కాసేపటికే ఓ అద్భుతం పూలమాల రూపంలో ఆమె మునిపంట తెగింది. కుర్రాడి లోలోన ఏదో తుళ్లింత. 'ఇదిగో..!' అంటూ ఆమె కుర్రాడి అరచేతిని తెరిచి చుట్టచుట్టిన మాలనుంచింది. మాల సగం జారిపోగా బయటికే తుళ్లిపడి కుర్రాడు గుప్పిట్లోకి లాక్కున్నాడు. ఆమె గది నిండా మరువపు సువాసనే ఎక్కువ. మల్లెలున్నాయి, కనకాంబరాలున్నాయి, గులాబీలున్నాయి.. బంతులు, చేమంతులున్నాయి కానీ, వాటిని మరువం మైమరిపించేసింది. ఇంకా విరవని మరువం మోపు వడలిపోతూ గది తలుపు మూలన నిలబెట్టి ఉంది. అవి తప్ప పెద్దగా మరేం లేవు ఆమె గదిలో. ఆమె అరచేతిని విప్పి వేళ్లను కళ్లకు దగ్గరగా పెట్టుకుని చూశాడు. దారం చేసిన సన్నని గాయాలు వేలు అంచుల్లో మెరుస్తున్నాయి. పచ్చటి మరువం మరకలు అరచేతిన అక్కడక్కడా గోరింటతో తగాదా పెట్టుకుంటున్నాయి. వాటి మధ్య మల్లె రేకుల తెల్లదనం అడ్డుపడి ఏదో పరిష్కారం చేసే పనిలో ఉంది. ఆమె అరచేతిని తిప్పకుండానే అలానే ముద్దెట్టుకుని కుర్రాడు నవ్వాడు. ఆమే నవ్వింది.. కానీ, ఎందుకో అందులో సంతోషం లేదు..! కుర్రాడికి విషయం తెలుసు. ఈ రోజు నుంచి ఆమె బండి వేయడంలేదు. పక్కనే ఓ ఫ్లోరిస్ట్ దుకాణం వెలిసింది. ఎప్పటి నుంచో ఆమె పూల వ్యాపారం వడలిపోయింది. కాస్ట్లీ గుబాళింపులు, ప్లాస్టిక్ మెరుపులు చుట్టుకున్న కాడ గులాబీల ఐలవ్యూల ట్రెండ్, ఎగ్జోటిక్ బొకే సంస్కృతి మధ్య తన బండి మీది పూమాలలు విలువ కోల్పోయానని ఆమెకు ఇంకా అర్థం కాలేదు. ఇదివరకు బేరం తెగని సమస్య ఉండేది. ఇప్పుడు దారం తెగని రోజులుంటున్నాయి. ఫ్లోరిస్ట్ షాప్ దగ్గర పావుగంట సేపైనా ఆగుతున్న బళ్లు, తన బండి దగ్గర కనీసం అరనిమిషమైనా ఆగి చూడటం లేదు. కొన్ని క్షణాలు నిదానమై సర్రున ఫ్లోరిస్ట్ షాప్ పార్కింగ్‌లోకి దూకుతున్నాయి. పేరుకు బండే కానీ, ఆ చోటు నుంచి కదలడానికి లేదు. పబ్లిక్ రోడ్డైనా... అదంతే..! ఇదివరకులా మరువం దొరకడం లేదు. దొరికినా.. ఎవరూ మాల కట్టించుకోవట్లేదు. తక్కువకే వస్తాయని పచ్చిపూలు కొనుక్కెళ్లేవారే ఎక్కువ. అందుకే, ఫ్లోరిస్ట్ దగ్గర పని వెదుక్కుని వారమైంది. ఈ రోజు నుంచే వెళ్లాలి. ఆలోచనలన్నీ ఎండిపోయిన పూరేకుల్లా కూలిపోతున్నాయి. కుర్రాడు ఆమె అరచేతుల్ని ముఖమంతా అద్దుకుని గట్టిగా శ్వాసతీశాడు. ఆ వేళ్లను కళ్లకు ఒకలా అద్దుకున్నాడు. వాడి దగ్గరైనా ఆమె పూలు కట్టే కళకు విలువ మిగులుంది. ఆమె కళ్లు.. నీళ్లు జల్లిన తాజా మల్లెల్లా మెరిశాయి.

• •

గదికి ఆమె తాళం వేస్తుండటం ఎదురు మేడ మీంచి కుర్రాడు చూశాడు. ఎప్పుడూ.. ఆమె కట్టింది కుర్రాడు చూడని చీరలో.. తలంతా పూలమాల చుట్టుకొని కనిపించింది. ఆ పూల మాల మధ్యలో మరువం మురిపెంగా కదిలింది. ఎందుకో ఆమెకు మరువం అంటే అంతపిచ్చి..! కుర్రాడికి తెలీదు. ఆమె చీరను సర్దుకుంటూ ఇటు తిరిగి మేడ మీదకు చూసింది.. కుర్రాడు అక్కడే ఉంటాడని ముందే ఊహించి..! కుర్రాడు చేయూపాడు. ఆమె జడ వెనక్కేస్తూ వీడ్కోలు చెప్పింది. అలా పైకి చూస్తునే వీధి చివరికి నడుస్తోంది. కుర్రాడు రెండు నిమిషాలంటూ సైగ చేసి గబగబా మేడ మెట్లు దిగేశాడు. రొప్పుతూ ఆమె పక్కకెళ్లి నిల్చున్నాడు. కుర్రాడి వాళ్లమ్మ మొదటి అంతస్తు గదింటిలోంచి బయటకొచ్చి ఏదో అరుస్తూ చెప్పింది. సరేసరే.. అంటూ తలాడిస్తూ.. 'తెస్తాలే' అంటూ చేయూపాడు. అమ్మాయి కట్టు బాగుందంటూ ఆ అమ్మ అక్కడి నుంచే వేళ్లతో సైగ చేసింది.

పూలమ్మాయి పూవులానే నవ్వింది. కానీ, అంతలోనే ఆ నవ్వు రాలిపోయింది. అడుగు దూరంలో కరెంట్‌పోల్‌కు చైన్‌తో కట్టేసిన తన పూలబండి ఎదురైంది. గోనెపట్టాలు తడిసి ఉన్నాయి. వీధి కడిగి ముగ్గులేస్తూ పోయే మామ్మ.. రోజులానే వాటిని తడిపి ఉంచిదేమో అనుకుంది.. పూలమ్మాయి. తెలీదుగా.. ఈ రోజు నుంచి పూలబండి లేదని. ఓసారి పట్టా మీద చేతులు ఆన్చి చూసుకుంది. రిమ్ము విరిగిన టైరు మీద ఓ కాలుపెట్టి నిలబడే పూలమాల అల్లడం గుర్తొచ్చింది. కుర్రాడికి విషయం అర్థమైంది. ఏం మాట్లాడకుండానే.. ఆమె చేతిని లాక్కుని వేళ్ల కొసల్ని తన వేళ్లమధ్యకి ముడికట్టాడు. ఏ రోజూ ఆ సమయంలో ఆమె ఆ వీధిలో నడిచింది లేదు. అంతకు కొన్ని గంటల ముందే బండేసుకుని వెళ్లిపోయేది. వారిద్దరికీ తోడు కొందరు స్కూలు పిల్లలు వచ్చి చేరారు. వారి తలల్లో పూలు లేవు. ఫూలలాంటి క్లిప్పులు, బ్యాండ్‌లే..! కొన్ని పూలు

పెట్టుకోలేని జుట్టు కత్తిరింపులు, హెయిర్ స్టయిళ్లూ. ఆమెందుకో తన జడ మీది పూలమాలను వత్తుకుని చూసింది. మధ్యలో మరువం ఉందా? జారిపడిపోయిందా? అని వేళ్లను సుతిమెత్తగా కదిపిచూసుకుంది.



● ●

ఇంకాస్త దూరంలోనే ఫ్లోరిస్ట్ షాప్. రోజూ బండి తోసుకు అంతదూరం వెళ్లినా అలుపుండేది కాదు. కానీ, ఈ రోజెందుకో మనసూ అలసిపోయినట్టైంది ఆమెకు. ఆ వీధిలో కొన్ని చెట్ల వరసుంటుంది. దాన్నుంచి రోజులో ప్రతి సమయంలోను పూలు రాలిపడుతుంటాయి. ఆ వీధిలోకి నడిచే ఎవరైనా రాకుమారే..! తోపుడుబండి వేసుకెళ్లే ఆ పూలమ్మాయైనా..! ఆ వీధిలో ఆ చెట్ల పైపైకొమ్మల్లోకి, లోలో పచ్చటి వలయాల్లోకి ఆమె చూస్తూ ఓసారి గుంటలోకి బండి టైరు దిగబడిపోవడం గుర్తు. అప్పుడే ఆ టైరు రిమ్ము విరిగింది. కొన్ని చువ్వలు బయటకు పొడుచుకొస్తే.. వాటిని పూలమాలలానే వంపి మిగతా చువ్వలతో ముడేసింది. సరిగ్గా అదే గుంటలో కాలు మెలిపడేసరికి ఆమె ఆలోచనల్లోంచి బయటకొచ్చేసింది. కాలుని విదిలిస్తూనే ఓసారి చెట్లపైకి చూసుకుంది. రాలిపడుతున్న పూలను కుర్రాడు అరచేతుల్తో కొడుతూ పక్కనే నడుస్తున్నాడు. ఆమె కనురెప్పల మీద ఓ పూవొచ్చి పడితే.. దాంతోపాటు ఆమె కళ్లెమ్మట నీళ్లూ బుగ్గల మీంచి జారిపడ్డాయి. కుర్రాడు ఆమె వైపు చూసి ఆరా తీస్తాడేమోనని.. పూరేకుల్ని దులిపేసినట్టే కంటి తడిని తుడిచేసుకుంది. ఆ వీధి దాటగానే మెయిన్ రోడ్డుకి అవతల పక్క ఫ్లోరిస్ట్ షాప్ కనిపించింది. దాన్ని తెరిచే సమయం ఇంకా ఉంది. తనలా పనికొచ్చిన ఎవరో అమ్మాయి ఆ షాప్ మెట్ల మీదే కూర్చుని ఉంది. కుర్రాడు ఆమె వైపు చూపిస్తూ 'జత చేస్కో' అన్నట్టు కళ్లను తిప్పాడు. అక్కడ వదిలేసి వెనక్కు అప్పుడే వెళ్లిపోతాడేమోనని.. 'కాసేపు కూడా ఉండు..' అన్నట్టు ఆమె కుర్రాడి అరచేతుల్ని హత్తుకుంది. కానీ, వాడికెందుకో ఉండబుద్ధి కాలేదు. అంతకు ముందంటే.. కాలేజీకెళ్లి వచ్చేపుడు ఆమె బండి దగ్గర ఎంతసేపైనా ఉండి కబుర్లాడేవాడు. ఇప్పుడు ఓ మాట చెప్పాలన్నా షాపు ఓనరు పర్మిషన్ తీసుకోవాలి. షాపు అద్దాల్లోంచి వీడ్కోళ్లూ కనిపించవు. కుర్రాడికీ ఆమె పనికెళ్లడం ఇష్టంలేదు. ఎప్పటిలానే ఆమె వేళ్లు గాలికి పరిమళాల్ని అల్లించాలనే మనాది వాడిది. ఇష్టమున్నప్పుడు బండి మీద పట్టా కప్పేసి సిన్మాకో, షికారుకో పోవచ్చు. తను పేపరు వేసే సమయానికే ఆమె కూడా బండితో తన సైకిలెంటే సాగుతూ ఉదయాన్ని వికసించడం ఇక కుదరదు. అతడి ఆలోచనల్ని తెంచేస్తూ రోడ్డు అటు నుంచి ఓ కేక. షాపు ఓనరు మెట్ల మీద కూర్చున్న అమ్మాయికి తాళాలందించాడు. ఆమె షటర్ తీసేలోపు కుర్రాడు, పూలమ్మాయి అటు చేరుకున్నారు. షాపు ఓనరు కుర్రాడి వంక అదోలా చిరాగ్గా చూశాడు. పూలమ్మాయి 'సరే ఇక నువ్వెళ్లు' అంటూ కుర్రాడికి సైగ చేసింది. వాడు వెళ్లలేకపోయాడు కానీ, కొంచెం షాపవతలకు జరిగి ఆమెప్పుడూ బండి పెట్టే చోటులో తెలీకుండానే వెళ్లి నిలబడ్డాడు. షాపులోకి మెట్లెక్కుతూ పూలమ్మాయి కుర్రాడి వైపు చూసింది. వడలిపోయినా సువాసన పోని మరువంలానే కనిపించాడు. పాతమ్మాయి బొకేలన్నింటినీ షాపు ముందు అలంకరిస్తోంది. కొత్త పని కదా..! ఏం చేయాలో తెలీక ఆమె చుట్టుతానే పూలమ్మాయి తిరుగుతూ అన్నింటినీ ఆరాగా చూస్తోంది. సర్దడం అయ్యాక.. కొన్ని బాక్సుల్లోని పూలను జాగ్రత్తగా తీసి కత్తెరతో చివర్లు కట్ చేసి ఓ లెక్కన బొకేలో పేరుస్తోంది పాతమ్మాయి. అంతా అయ్యాక ఏదో స్ప్రే తెచ్చి ఆ పూలబొకే మీద కొట్టింది. దాని వాసనకు అప్పటినుంచి అలవాటు చేసుకున్న మరువం వాసన తేలిపోయింది పూలమ్మాయికి. ఎందుకో... తలమధ్యలోకి సుతిమెత్తగా వేళ్లను కదుపుతూ.. తనకు ప్రాణంలాంటి మరువం రాలిపోయిందో లేదో తడిమిచూసింది. అది ఉంది, కానీ..! ✦

ఇల్లస్ట్రేటర్ : ఏంజెల్ బొలిగన్

పూలనే కునుకేయమంటా..!

యుద్ధ సంద్రం



చిత్రికపట్టే చిత్రకళ

విశేషం

బొమ్మలు వేయాలంటే ఓ కళాత్మక హృదయం వుండాలి. బొమ్మలు చెక్కాలంటే హృదయంతోపాటు నైపుణ్యం వుండాలి. వీటితోపాటు అనుభవం వుంటే వారి ఊహలకు రెక్కలొచ్చినట్లే. బొమ్మకు ఒద్దికైన రూపాన్నివ్వడంలో ఏమాత్రం రాజీపడరు మైసూర్‌లోని ఇన్లే వర్క్ కళాకారులు. వారు అనుకున్న బొమ్మ రూపం తీసుకురావడానికి వివిధ రంగుల చెక్కలను సేకరిస్తారు. ఇదేంటి రంగులకు బదులు చెక్కలనుకుంటున్నారా? వాటి గురించి తెలుసుకుందామా ?

కర్ణాటక మైసూర్‌లో రోజుకో కొత్తరకపు కళ ఊపిరిపోసుకుంటున్నా వాటికి ఆదరణ లభిస్తూనే ఉంది. అలాంటిదే ఒక ప్రత్యేకమైన కళ 'మైసూర్ రోజువుడ్ ఇన్లే వర్క్'. ఓ పెయింటింగ్ వేయడానికి రంగులు లేదా ఆయిల్ పెయింట్స్ తదితరాలు ఎలా సమకూర్చుకుంటామో ఇన్లే వర్క్ కోసం కళాకారులూ ఓ ఫొటో ఫ్రేమ్‌లోకి బొమ్మ తయారు చేయడానికి అవసరమైన రంగులకు బదులు అలాంటి రకం రంగు చెక్కను సేకరిస్తారు. బొమ్మకు ఎరుపు రంగు వేయాలంటే ముదురు టేకు రంగు చెక్క, తెలుపు కోసం పాలకర్ర ఇలా ఒక్కో రంగు కోసం ఒక్కో రకం చెక్కను ఉపయోగిస్తుంటారు. ఇలా అన్ని రకాల చెక్కలను చెక్కి వాటిని ఒక ఫ్రేములో అమర్చటం ఇన్లే. ఈ కళ మైసూర్ రాజుల కాలంలో బాగా వర్ధిల్లిందని వినికిడి. ఆ కాలంలో రోజవుడ్ స్థానికంగా సమృద్ధిగా లభించటంతో 'షౌకత్ అలీ' అనే కళాకారుడు దీన్ని పరిచయం చేశాడని స్థానికులు చెబుతుంటారు. అప్పట్లోనే ఇది బాగా ప్రాచుర్యం పొందింది. సులభంగా ఉండటంతో సామాన్య కళాకారులు కూడా దీన్ని నేర్చుకుని వివిధ ఆకృతుల్లో చెక్కి వాటికి తమదైన గుర్తింపును తెచ్చారు.



వినూత్నంగా ...

ప్రారంభంలో వీటిని రోజువుడ్, ఏనుగు దంతాలతో తయారు చేసేవారు. కొంతకాలం తర్వాత ఇక్కడ ఐవరీని నిషేధించటంతో దానికి ప్రత్యామ్నాయంగా తెలుపు రంగు చెక్క, ప్లాస్టిక్‌ను తయారీలో వినియోగిస్తున్నారు. ప్లైవుడ్‌ను బొమ్మ తయారీకి ఆధారంగా ఉపయోగిస్తారు. పటాన్, మడ్డీ, పాలకర్ర, ఎల్లో వుడ్, తెల్లటి దేవదారు, రోజువుడ్, చిల్లీ పైన్, రబ్బరు కలప, ఎర్ర కలప, పనస చెక్క ఇలా వివిధ రంగుల్లో సహజంగా లభించే చెక్కలను అడివి నుంచి ముడి పదార్థాలుగా సేకరిస్తారు.

బొమ్మ తయారీ మొత్తం వివిధ దశల్లో చేస్తారు. ప్రతి విభాగంలో అనుభవం, నైపుణ్యం కలిగిన కళాకారులుంటారు. దీంతో పని సులువవుతుంది. నాణ్యతకూ లోటుండదు. కావాల్సిన ముడి పదార్థాలు సేకరించిన తర్వాత వాటిలో తయారీకి ఉపయోగపడే రంగు చెక్కలను ఫైనల్ చేస్తారు. తయారు చేయాలనుకుంటున్న బొమ్మ డిజైన్‌ను ఒక కాగితంపై డ్రాయింగ్ రూపంలో గీసుకుంటారు. వాటిలో ఎలాంటి రంగు చెక్కలు ఉపయోగించాలనుకుంటున్నారో అంచనాకు వస్తారు. వాటిని చెక్క సైజుకు సరిపోయే విధంగా డ్రాయింగ్ గీసుకుని, కాగితాన్ని చెక్కపై పెట్టి పేపరు అంచుల వెంబడి చిత్రీక పడతారు. అలా వివిధ రంగుల చెక్కలను చిత్రిక పట్టిన తర్వాత వాటికి నగిషీ పెట్టడానికి 'ఫ్లింట్ పేపర్ల'ను వాడతారు. దీంతో చెక్కముక్కల ఉపరితలం నునుపుగా తయారవుతుంది. తయారైన ముక్కలను ఫ్రేములో జాగ్రత్తగా అమర్చుతారు. ఈ ముక్కలన్నింటిని అతికించడానికి కొద్ది పాళ్లలో మైనం, బొగ్గు మిశ్రమాన్ని ఉపయోగిస్తారు. దీంతో బొమ్మ ముచ్చటైన రూపాన్ని సంతరించుకుంటుంది.

భౌగోళిక గుర్తింపు

వీటిని ఎక్కువగా అలంకరణ వస్తువులుగా ఉపయోగిస్తారు. ఈ కళాకృతులు ఎక్కువగా మైసూరు చుట్టు పక్కల ప్రాంతాల్లో తయారవుతాయి. వీటి మీద రెండు వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. వీటికి స్థానిక కళాకారులు ఉపయోగించే డిజైన్లు, శైలి, చారిత్రక ప్రాధాన్యత కారణంగా దీనికి భౌగోళిక గుర్తింపూ లభించింది. ఇలా ఆనాటి కళకు గుర్తింపు లభించటం నిజంగా గర్వించదగ్గ విషయమే కదండీ!

- అవనిగడ్డ అర్చన

విజేత

టీటీ.. 123...

బడి నుంచి వచ్చాక అల్లరి చిల్లరగా తిరిగేస్తున్న కొడుకుని అదుపుచేసేందుకు క్రీడల్లో చేర్పించింది అతని తల్లి. అప్పుడు ఆ కుటుంబ సభ్యులెవరూ తనోగొప్ప టేబుల్ టెన్నిస్ ప్లేయర్ అవుతాడని ఊహించలేదు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక ఉద్యోగంలో చేరిపోతాడనుకున్నారు. కానీ తను మాత్రం టేబుల్ టెన్నిస్ వైపే పరుగులు తీశాడు. అలా టేబుల్ టెన్నిస్ జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఆ తర్వాత సీనియర్స్ విభాగంలోకి ప్రవేశించి భారత్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల్లో రెండవ అత్యుత్తమ ఆటగాడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు సతియన్ జ్ఞానశేఖరన్ (25). ప్రస్తుతం టేబుల్ టెన్నిస్ ప్రపంచ ర్యాంకింగ్‌లో ముందున్న ఆచంట శరత్‌ను దాటుకుని 31వ స్థానంలో ఉన్న సతియన్ పరిచయం మీ కోసం.

★ సతియన్ జ్ఞానశేఖరన్ జనవరి 8, 1993 చెన్నైలో పుట్టాడు.

★ తండ్రి జ్ఞానశేఖరన్, తల్లి మలర్‌కూడి.

★ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తిచేశాడు.

★ బడి నుంచి వచ్చాక తెగ అల్లరిచేసేస్తుండటంతో సతియన్‌కు టేబుల్ టెన్నిస్‌లో శిక్షణ ఇప్పించాలనుకున్నారు మలర్‌కూడి. అప్పటికే తన అక్కలు దివ్య, రేఖ ఇద్దరూ టేబుల్ టెన్నిస్‌లో శిక్షణ తీసుకుంటుండటంతో సతియన్‌ను కూడా చెన్నైలోని టేబుల్ టెన్నిస్ స్టేడియానికి తీసుకొచ్చేవారు తల్లి మాలర్‌కుడి. అలా ఐదేళ్ళ వయసులో టేబుల్ టెన్నిస్ శిక్షణలో అడుగుపెట్టాడు సతియన్. అప్పటికి తను టేబుల్ టెన్నిస్ ఆడేందుకు టేబుల్ అంత ఎత్తు కూడా లేడట. అయితే ఆటపై తన ఆసక్తిని గమనించిన కోచ్ చంద్రశేఖర్, అశోక్ ఇద్దరూ సతియన్‌కు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చేవారు.

★ పదకొండేళ్ళ వయసుకే టేబుల్ టెన్నిస్‌లో జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. అలా జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదగడానికి తనకు ఎక్కువ సమయం పట్టలేదు.

★ పదమూడేళ్ళ వయసుకే టేబుల్ టెన్నిస్ జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని అందుకున్నాడు.

★ అమ్మనాన్నలు క్రీడల కంటే ముందు చదువుపైనే శ్రద్ధపెట్టమనేవారు. కానీ సతియన్‌ను ఎక్కువగా ఆకట్టుకుంది టేబుల్ టెన్నిస్సే. క్రీడలో వెనుకపడకుండా ఉండేందుకు రోజూ ఉదయం ఐదింటికే లేచి ప్రాక్టీస్ కోసం వెళ్ళేవాడట సతియన్.

★ 2013లో బెల్జియంలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో పాల్గొని కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ విజయం తర్వాత తనెప్పుడూ వెనుదిరిగి చూడలేదు.

★ 2014లో టెన్నిస్ ప్రపంచ చాపియన్‌షిప్ పోటీల్లో సీనియర్స్ విభాగంలోకి ప్రవేశించి సతియన్ బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత సీనియర్ విభాగంలో సింగిల్స్‌తోపాటు మిక్స్‌డ్ డబుల్స్ పోటీల్లో అద్భుతమైన ప్రదర్శనలిచ్చాడు సతియన్.

★ 2015లో అనారోగ్యం కారణంగా కొంత కాలం ఆటకి దూరమైనా.. స్పెషల్ కోచ్ రమణ్‌తోపాటు తండ్రి ప్రోత్సాహంతో సతియన్ తిరిగి ఫామ్‌లోకి రాగలిగాడు.

★ 2016లో బల్గేరియాలో జరిగి మెన్స్ సింగిల్స్‌లో పాల్గొని రజత పతకాన్ని అందుకున్నాడు.

★ 2017లో బెల్జియంలో జరిగిన మెన్స్ సింగిల్స్‌తోపాటు స్వీడన్‌లో జరిగిన మెన్స్ డబుల్స్ రెండు పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి వరల్డ్ ర్యాంకింగ్‌లో టాప్ 50లో చోటు దక్కించుకున్నాడు.

★ 2018లో గోల్డ్‌కోస్ట్‌లో జరిగిన మెన్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో హర్మీత్ దేశాయ్‌తో కలిసి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. అదే సంవత్సరం ఖతార్‌లో జరిగిన ఐటిటిఎఫ్ వరల్డ్ టూర్ ప్లాటినమ్ కత్తార్ ఓపెన్ పోటీల్లో టేబుల్ టెన్నిస్ ప్రపంచ ర్యాంకింగ్‌లో 27వ స్థానంలో ఉన్న యుయా ఒషిమాను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం మరో విశేషం. అదే సంవత్సరం టొయిసా టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నాడు.

★ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో తనో టోర్నమెంట్‌కు వెళ్ళాలి అప్పుడే ఫైనల్ పరీక్షలు కావడంతో తను పరీక్షని మానుకుని టోర్నమెంట్‌కు వెళ్ళాలనుకున్నాడు. అయితే, అందుకు కాలేజీ యాజమాన్యం అంగీకరించపోవడంతో ఉదయం పరీక్షలు రాసి వెంటనే టోర్నమెంట్‌కు హాజరయ్యాడు. సతియన్‌కు ఇదొక మరపురాని సంఘటన.

★ 2017లో మనికా బాత్రాతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో పాల్గొని తన అపోనెంట్ శరత్ కమల్, మౌనిమా దాస్‌లను ఓడించాడు. ఈ విజయంతో తను ప్రపంచ ర్యాంకింగ్‌లో శరత్‌ను దాటుకుని ముందుకెళ్ళడమే కాదు, టేబుల్ టెన్నిస్‌లో భారతీయ రెండవ అత్యుత్తమ ఆటగాడిగా నిలిచాడు.

★ ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్‌లో సతియన్‌ది 31వ స్థానం.

★ వరల్డ్ క్లాస్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడిగా పేరుతెచ్చుకోవడంతోపాటు వరల్డ్ ర్యాంకింగ్‌లో టాప్ 20లో ఉండాలనేది తన ఆశయం.

★ ప్రస్తుతం 2020 ఒలింపిక్స్ లక్ష్యంగా తన శిక్షణని కొనసాగిస్తున్నాడు సతియన్.

- శర్వాణి



మాగ్నిఫిసెంట్ మేరీ..

- కిరణ్

ఐరావతంలా ఏమీ ఉండదు. ఐదడుగులే ఉంటుంది. టన్నులకొద్దీ బరువేమీ కాదు. నలభై ఎనిమిది కిలోలే ఉంటుంది. కాని బిగిసిన పిడికిళ్లు బాక్సింగ్ గ్లౌజ్‌లోంచి బుల్లెట్లలా దూసుకొచ్చి, పంచ్ తగులుతుంటే ఏనుగు కాలేసి తొక్కినట్లే ఉంటుంది. అదురు బెదురు లేకుండా సింహంలా లంఘిస్తుంటే ఆ చూపులకే చెమట్లు పట్టేస్తాయి. జింకపిల్లలా బాక్సింగ్ రింగ్ మొత్తం ఎగురుతూ కన్‌ఫ్యూజ్ చేసేస్తుంది. జింకలోని చలాకీతనం, ఏనుగులోని బలం, సింహంలోని ఒడుపు అన్నీ ఒక్కరిలోనే ఉంటాయని బాక్సింగ్ ప్రపంచం ఎక్స్‌పెక్ట్ చేయలేదు. అందుకే ఇరవై ఏళ్లు అయినా సరే అదే పేరు పదే పదే రింగ్‌లో మార్మోగుతూనే ఉంది. ఆమె మాగ్నిఫిసెంట్.. బాక్సర్ మేరీ కోమ్.

సముద్రపు అల వస్తుంది వెళుతుంది. సునామీ ఎప్పుడో ఒక్కసారే వస్తుంది. క్యాలెండర్ తిరిగేకొద్దీ ఎవరికైనా పవర్ తగ్గుతుంది. పంచ్‌లో పదును తగ్గుతుంది. కానీ, ఈ సింహానికి క్యాలెండర్‌తో పని లేదు. అలలా వెనక్కి వెళ్లినట్టే కనపడుతుంది. కానీ, ఉవ్వెత్తున కెరటంలా విరుచుకుపడుతుంది. సునామీలా ప్రత్యర్థిని పంచ్‌ల వరదలో ముంచేస్తుంది. బాక్సింగ్ రింగ్‌లోకి దిగిందంటే ఈ మేరీ కోమ్ దమ్ము చూపించి ప్రత్యర్థి దుమ్ము రేపేస్తుంది. పర్సనాలిటీతో పని లేకుండానే బాక్సింగ్‌పై పట్టు బిగించేసింది.

పెళ్లి, పిల్లలు బాధ్యతలన్నీ తన హెల్మెట్‌లో పెట్టేసుకుని, బాక్సింగ్ మాత్రం వదలకుండా రికార్డులు బద్దలు కొడుతూనే ఉంది. వయసనేది కాగితం మీద రాసుకోవడానికే తప్ప, తనతో డిఫెన్స్ ఆడటానికి కూడా పనికిరాదని తేల్చేసింది. ఈశాన్య రాష్ట్రంలో మారుమూల పుట్టిన ఈ డైమండ్, ఇప్పుడు ప్రపంచ బాక్సింగ్‌లోనే ఇండియాకు కేరాఫ్ అడ్రస్‌గా నిలబడిపోయింది.

మెరుపు దాడి

2018 నవంబర్ 25. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ నడుస్తోంది. ఉక్రెయిన్‌కు చెందిన హన్నా ఒఖోటా. మన మేరీ కోమ్‌తో తలపడుతుంది. మేరీ కోమ్ చాలా సైలెంట్‌గా కనపడింది. చిరుతలా లంఘించలేదు. పులిలా గాండ్రించలేదు. డిఫెన్స్‌లో ఉన్నట్లే ప్రత్యర్థి చుట్టూ తిరిగింది. దాంతో ప్రత్యర్థి తానున్న ప్లేస్‌లోనే గుండ్రంగా తిరగాల్సి వచ్చింది. ఇక్కడే సగం ఓడిపోయింది ప్రత్యర్థి. ఉన్న ప్లేస్‌లోనే తిరిగితే.. ఆటోమేటిక్‌గా తొందరగా అలసిపోతారు. ప్రత్యర్థికి అవకాశమిస్తున్నట్లే ఇస్తూ, అదను చూసి పదునుగా పంచ్‌లు విసిరింది.. మెరుపుదాడి చేసింది మేరీ కోమ్. చూసినవారికి ఎవరికైనా మేరీకోమ్‌లోని 20 ఏళ్ల అనుభవం స్పష్టంగా కనపడుతుంది. ప్రత్యర్థిని అలసిపోయేలా చేసి, చివరిలో దాడి పెంచేసింది. విజయం సునాయాసంగా దక్కించుకుంది. అందుకే గెలిచాక చెప్పింది 'శక్తినంత ధారపోసి గెలవాలని చూడలేదు. యుక్తిగా టెక్నిక్ వాడి గెలవడం నేర్చుకున్నాను. ఒకప్పటి మేరీకోమ్ వేరు. ఇప్పుడు వేరు. గెలుపుకు వ్యూహాలు అవసరమని తెలుసుకున్నాను. ఆ విషయంలో విజయం సాధించాను'. ఆమె గెలుపు మాట.

రాటుదేలిన మొండితనం

కానీ, ఇప్పుడే కాదు. మొదటి నుంచి మేరీకోమ్ స్టయిల్ దాదాపు ఇంతే. అఫెన్స్ కన్నా డిఫెన్స్‌లో ఉంటూనే, సడెన్‌గా అఫెన్స్‌లోకి టర్న్ కావడమనే టెక్నిక్‌ను మేరీ ఫాలో అవుతుంది. బాక్సింగ్ రింగ్‌లో ఆమె యాటిట్యూడ్‌ను మనం పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోంది. అఫెన్స్‌లోకి టర్న్ కావాల్సిన టైమ్‌లో అవకుండా ఫెయిల్ అయినప్పుడే, ఆమె ఓటమి పాలైంది. నాలుగు పంచ్‌లు పడగానే ప్రత్యర్థి పని అయిపోయిందనే

దృఢసంకల్పానికి మరో పేరు

బాక్సింగ్‌లో మేరీకోమ్ రాణించడం వెనుక కోచ్ ఇబోంచా సింగ్ పాత్ర కీలకమైనది. మొదట ఇబోంచా సింగ్ దగ్గరకు వెళ్లిన మేరీకోమ్‌కు తిరస్కారమే ఎదురైంది. ఆమెకు ఉన్న పర్సనాలిటీ రీత్యా బాక్సింగ్ చేయలేదని ఇబోంచా మొదట్లో భావించారు. కాని మేరీకోమ్ మొండిఘటం కదా..! వదిలిపెట్టలేదు. ఆయన ఓకే చెప్పేవరకు వదిలిపెట్టలేదు. వదిలించుకోవడానికి ఓ ప్లాన్ వేసిన కోచ్.. మేరీకోమ్‌ను రమ్మన్నారు. ఉత్సాహంగా వెళ్లిన మేరీని ఓ బల్ల మీద కూర్చోమని చెప్పేవారు. అలా కూర్చుని తన షూస్ సరి చేసుకుంటూ, ఎవరు ఎలా ప్రాక్టీస్ చేస్తున్నారో చూస్తూ ఉండేది. ఇక చాలు ఈ రోజుకి వెళ్లు అని కోచ్ చెప్పేవరకు కదిలేదు కాదు. ఇలా దాదాపు 20 రోజుల దాకా కథ నడుస్తూనే ఉంది. ఈలోపు అక్కడికి వచ్చేవారంతా ఒక్కొక్కరు మేరీకి పరిచయమయ్యారు. అందరూ పలకరించడం మొదలెట్టారు. కానీ, కోచ్ మాత్రం కరగలేదు. ఒకరోజు తనకు వెళ్లమని చెప్పడం మర్చిపోయారు ఇబోంచా సింగ్. అంతే కదలకుండా ఆ బల్ల మీదే అలాగే కూర్చుంది. ఎప్పుడో తన పని అంతా అయిపోయాక, మేరీకోమ్ సంగతి గుర్తొచ్చింది. అప్పటికే రాత్రి చాలా టైమ్ అయింది. వెంటనే, ఉందా లేదా అని చూస్తే.. అక్కడే ఆ బల్ల మీదే అలాగే కూర్చుని ఉన్న మేరీకోమ్ కనపడింది. ఆ క్షణంలో ఇబోంచాకు మేరీకోమ్ సంకల్ప బలం అర్థమైంది. ఆ ఓర్పుకు ఆయన కరిగిపోయారు. ఆ తర్వాతి రోజు నుంచే ప్రాక్టీస్ మొదలెట్టించారు. అదే కోచ్ మేరీకోమ్ పెళ్లి చేసుకున్నానని చెప్పడానికి వచ్చినప్పుడు.. సీరియస్‌గా రియాక్టయ్యారు. కెరీర్ పెరుగుతున్న సమయంలో పెళ్లి చేసుకోవడం ఏంటని క్లాసు తీసుకున్నారు. వారిద్దరి మధ్య పెద్ద వాదనే నడిచింది. మగ క్రీడాకారులకు లేని అభ్యంతరం తనకు ఎందుకని మేరీకోమ్ ప్రశ్నించింది. ప్రకృతిపరంగా స్త్రీ శరీర నిర్మాణం, ఆ ఫంక్షనింగ్ తేడా ఉంటాయని, దాని వల్ల శక్తి తగ్గిపోతుందని, కెరీర్ కోల్పోతావని కోచ్ హెచ్చరించారు. వాటన్నిటిని తాను అధిగమిస్తానని దృఢ సంకల్పంతో మేరీకోమ్ కోచ్‌కు స్పష్టం చేసింది. ఆమె పట్టుదల చూసి మరోసారి ఆశ్చర్యపోయారు ఇబోంచా సింగ్. మేరీకోమ్ నిర్ణయానికి తల వంచి, ఆమెకు కోచ్‌గా కొనసాగటమే కాదు, ఆ తర్వాతే ఎక్కువ విజయాలు సాధించటంతో.. మేరీకోమ్ వాదనే గెలిచింది.

అనుకుంటారు ఎవరైనా. మేరీకోమ్ విషయంలో కూడా అదే ఫీలయ్యారు. మొదటి రౌండ్లలో ఆమెపై పంచ్‌లు విసిరి, ఇక గెలుపును అందుకోవడం ఖాయమనే ఫీలింగ్‌లోకి వెళ్లిపోతారు. కాని దానికి సరిపడా స్టామినా మేరీకి ఫుల్లుగా ఉంది. పుట్టుకతోనే వచ్చిన పట్టుదల, సాధనతో రాటుదేలిన మొండితనం ఆమెకు దేన్నైనా తట్టుకునే శక్తిని ఇచ్చాయి. అందుకే సరిగ్గా ఆ సమయంలోనే మేరీ రివర్స్‌గేర్‌లో దాడికి దిగుతుంది. ఊహించని ఈ ట్విస్ట్‌తో ప్రత్యర్థి కన్‌ఫ్యూజన్‌లోకి వెళ్లిపోతారు. ఆ స్టేజ్‌లో ఉండగానే మేరీకోమ్ తన పని పూర్తి చేసేస్తుంది. అంటే కాంపిటీటర్‌ను కాన్ఫిడెన్స్ నుంచి ఓవర్ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకెళ్లి, ఆ తర్వాత కాన్ఫిడెన్సే లేకుండా చేయడమనే టెక్నిక్ ఇది. దీనిని మేరీకోమ్ సక్సెస్‌ఫుల్‌గా ఎగ్జిక్యూట్ చేసింది. చేస్తోంది.

ఇంతకు పదిరెట్లు

ముగ్గురు పిల్లలు, భర్తతో జీవిత చక్రం నడిపిస్తూనే 35 ఏళ్ల వయసున్న మహిళ ఆరోగ్యం, ఫిట్‌నెస్ జనరల్‌గా ఎలా ఉంటాయో మనం చూస్తూనే ఉన్నాం. కాల్షియమ్ లెవెల్స్ తగ్గిపోవడం, హార్మోన్స్ లెవెల్స్‌లో తేడాలూ... ఇలా రకరకాల సమస్యలు 30 దాటగానే మొదలవుతున్నాయి. అథ్లెటిక్స్‌లో ఉన్నవాళ్లు కూడా ఆ వయసు వచ్చేసరికి ఫైనాన్షియల్ వ్యవహారాలు చక్కబెట్టుకునే పనిలో పడిపోతున్నారు. ఇక అక్కడితో చాలు అనుకుని సరిపెట్టుకుంటున్నారు. అంతకంటే ముందుకు వెళ్లటం తమ వల్లకాదనే నిర్ణయానికి వచ్చేశారు. ఇలాంటి సిస్టమ్‌లో, అలాంటి వారి మధ్యలోనే బతుకుతున్న మేరీకోమ్ మాత్రం అందుకు భిన్నంగా ఎదురెళుతోంది. తన ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూనే, మరోవైపు ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే తన కెరీర్‌కు ఏ మాత్రం బ్రేక్ లేకుండా చూసుకుంటోంది. ఆమె సంకల్పం, పట్టుదలలే ఇందుకు కారణం. కానీ, ఆమె క్రీడా జీవితం మొదలు నుంచి చివరి వరకు తెలిసినవారెవరికీ అస్సలు ఆశ్చర్యమే కలగదు. ఎందుకంటే ఇంతకు పది రెట్లు కష్టాలు పడి మరీ బాక్సింగ్‌లో రాణించి రాణిలా నిలిచింది.

1983లో పుట్టిన మేరీకోమ్ 15 ఏళ్ల వయసులో బాక్సింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. బాక్సింగ్ మీద ఆసక్తి కాదు, తాను కూడా పేరు తెచ్చుకోవాలని, మారుమూల ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఉన్న తన కుటుంబానికి, తన ఊరికి పేరు తేవాలనేదే అసలైన కోరిక. మణిపూర్ బాక్సర్ డింకో సింగ్‌లా తన పేరు

సంవత్సరం	పతకం	బరువు	పోటీలు	వేదిక
2005	స్వర్ణం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	కౌసింగ్, తైవాన్
2005	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	పొదోల్స్క్, రష్యా
2006	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	న్యూఢిల్లీ, భారత్
2006	స్వర్ణం	46	వీనస్ ఉమెన్స్ బాక్స్ కప్	వెస్లె, డెన్మార్క్
2008	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	నింగ్‌బో, చైనా
2008	రజతం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	గువాహటి, భారత్
2009	స్వర్ణం	46	ఏషియన్ ఇండోర్ గేమ్స్	హనోయి, వియత్నామ్
2010	స్వర్ణం	48	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	బ్రిడ్జ్ టౌన్, బార్బడోస్
2010	స్వర్ణం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	ఆస్తానా, కజకిస్తాన్
2010	కాంస్యం	51	ఏషియన్ గేమ్స్	గువాన్జుఋ, చైనా
2011	స్వర్ణం	48	ఏషియన్ ఉమెన్స్ కప్	హైకు, చైనా
2012	స్వర్ణం	41	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	ఉలన్‌బేటర్, మంగోలియా
2012	కాంస్యం	51	సమ్మర్ ఒలింపిక్స్	లండన్, యుకె
2014	స్వర్ణం	51	ఏషియన్ గేమ్స్	ఇన్‌చియాన్, దక్షిణ కొరియా
2017	స్వర్ణం	48	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	హొచిమిన్ సిటీ, వియత్నామ్
2018	స్వర్ణం	45-48	కామన్‌వెల్త్ గేమ్స్	గోల్డ్‌కోస్ట్, ఆస్ట్రేలియా
2018	స్వర్ణం	45-48	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	న్యూఢిల్లీ, భారత్

ఒక ఎత్తు. ఇన్ని చేస్తూనే బరువును మెయిన్‌టెయిన్ చేయడం మరో ఎత్తు. ఇందుకు డైట్ చాలా ముఖ్యం. అన్నిటినీ పాటించింది. ఆడవారికి నెలలో మూడురోజులు రుతుస్రావంతో ఇబ్బందిపడే సమయం కూడా మేరీకోమ్ లెక్కలో లేదు. రోజువారీ ప్రక్రియలా చూసిందే తప్ప, ప్రాక్టీస్‌కు ఆటంకంగా ఏనాడూ భావించలేదు. ఎక్కడా ఏ లోపం లేకుండా, కోచ్ చెప్పింది తూచ తప్పకుండా ఫాలో అయి.. తన కెరీర్‌ను అత్యద్భుతంగా మలుచుకుంది.

ఓటమి.. గెలుపులు...

'నీకిక పెళ్లేం అవుతుంది' అని వచ్చే ప్రశ్నలకు సమాధానంగా కరోంగ్ కనపడ్డాడు. తన కెరీర్‌ను గౌరవించి, తనకు తోడుగా నిలబడేవాడు కావాలనుకుంది, అందుకు కరోంగ్ నిదర్శనంగా నిలిచాడు. నిలుస్తున్నాడు. పెళ్లయినా, ముగ్గురు పిల్లలు ఇలా వైవాహిక ప్రయాణంతో పాటు సమాంతరంగా తన క్రీడా జైత్రయాత్ర

ఎస్.. ఐయామ్ రెడీ..!

మే 9, చైనా. ఫైనల్స్‌కు రంగం సిద్ధమైంది. మేరీకోమ్ మాత్రం ఇండియాకు ఫోన్లు చేస్తూనే ఉంది. మాట్లాడుతూనే ఉంది. ప్రాక్టీస్ మాత్రం విడిచిపెట్టలేదు. ప్రత్యర్థి సామాన్యురాలు కాదు. ఉత్తరకొరియాకు చెందిన కిమ్ మ్యోంగ్ సిమ్. అప్పటివరకు ఆమే చాంపియన్. ఆమెను ఓడించడం అంత సులభం కాదనే అందరూ అనుకుంటున్నారు. కోచ్ అప్పటికే అడిగారు మేరీకోమ్ "ఆర్ యూ రెడీ" అని. "ఎస్. ఐయామ్ రెడీ" అంది. కోచ్ మళ్లీ గట్టిగా అడిగాడు.. "నేను అడిగేది ఫిజికల్‌గా కాదు.. మెంటల్‌గా రెడీయేనా" అని... కళ్ల నిండా నీళ్లు తిరుగుతుంటే.. "యెస్ ఐ యామ్ రెడీ" అంటూ స్ట్రాంగ్‌గా బదులిచ్చింది మేరీ కోమ్. ఆ పట్టుదలకు కోచ్ కూడా కదిలిపోయాడు.

ఫైట్ మొదలైంది. హోరాహోరీగా సాగింది. కోచ్‌కు ఎక్కడా మేరీకోమ్ అటాకింగ్‌లో తేడా కనపడలేదు. మేరీకోమ్ అంతే. ఒకసారి రింగ్‌లోకి

డిసీజ్‌తో బాధపడుతున్న కొడుకుకు సర్జరీ చేయాలని ఎప్పుడో నిర్ణయించారు. ఆ సమయానికి ఉండాలంటే ఏషియన్‌కప్‌కు వెళ్లకూడదు. ఎందుకంటే సర్జరీ మామూలు విషయమేమీ కాదు. క్రిటికలే. అప్పటికే చాలా ఇబ్బంది పడుతున్న కొడుకును వదిలి ఏషియన్ గేమ్స్‌కు అతి కష్టం మీదే వెళ్లింది మేరీ కోమ్. అయినా గోల్డ్ గెలుచుకుంది. ఆమె కొడుకుకు సర్జరీ సక్సెస్‌ఫుల్‌గా పూర్తయింది. పడిన మానసిక వేదనంతా తీరిపోయేలా కొడుకును గుండెలకు హత్తుకుంది మేరీకోమ్. ఆమె భర్త మీడియాతో చెప్పాడు "మేం చాలాసేపు డిస్కస్ చేశాం. ఈ గేమ్స్‌కు వెళ్లాలా ఆగిపోవాలా అని. చివరకు వెళ్లాలని ఇద్దరం కలిసి నిర్ణయించాం. ఇంత బాధలోనూ తను గోల్డ్ మెడల్ సాధించి, తానెంత ధీరురాలో నిరూపించుకుంది".

ఏం గెలవబోతున్నారు?

ప్రభుత్వం మంచి ఉద్యోగాన్ని ఇచ్చింది. కెరీర్‌లో సాధించిన సంపాదనతో మంచి జీవితాన్ని మేరీకోమ్ సంపాదించింది. తన పిల్లలకు బంగారు భవిష్యత్‌కు ఇప్పుడే రెడ్ కార్పెట్ వేసేసింది. వాస్తవంగా చెప్పాలంటే జీవితంలో ఆమె సంపూర్ణ విజయం సాధించింది. మరొకరు అయితే వచ్చిన డబ్బును రెట్టింపు చేసుకోవడానికి వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి, ఆ దిశగా మెల్లగా తమ కెరీర్‌ను తిప్పుకునేవారు. లేదంటే కోచ్‌గా అవతారం ఎత్తేవారు. ఏ ప్రభుత్వ క్రీడా సంస్థల్లోనో మంచి పోస్టు సంపాదించుకునేవారు. కానీ, మేరీకోమ్‌కు బాక్సింగ్ మీద తృప్తి తీరలేదు. సాధించిన విజయాలు ఆమె క్రీడా దాహాన్ని తీర్చలేదు. అందుకే కఠోర శ్రమను కొనసాగిస్తూనే మరిన్ని విజయాలు సాధించేందుకు ఉవ్విళ్లూరుతోంది. ఈసారి జరిగే ఒలింపిక్స్‌లో స్వర్ణపతకమే లక్ష్యంగా ఇప్పటినుంచే కసరత్తు మొదలెట్టింది. ఎప్పుడైనా ఎదురైతే ఈసారి ఎక్కడ ఆడుతున్నారు, ఏం గెలవబోతున్నారని మాత్రమే అడగాలి, అంతేగాని వయసు ఎంత? ఇంకా ఆడతారా? లాంటి పిచ్చి ప్రశ్నలు వేయకూడదు. ఎందుకంటే ఆమె తన వయసు లెక్కేయడం ఎప్పుడో మానేసింది. పతకాలు మాత్రమే. ★

దృఢసంకల్పానికి మరో పేరు

బాక్సింగ్‌లో మేరీకోమ్ రాణించడం వెనుక కోచ్ ఇబోంచా సింగ్ పాత్ర కీలకమైనది. మొదట ఇబోంచా సింగ్ దగ్గరకు వెళ్లిన మేరీకోమ్‌కు తిరస్కారమే ఎదురైంది. ఆమెకు ఉన్న పర్సనాలిటీ రీత్యా బాక్సింగ్ చేయలేదని ఇబోంచా మొదట్లో భావించారు. కాని మేరీకోమ్ మొండిఘటం కదా..! వదిలిపెట్టలేదు. ఆయన ఓకే చెప్పేవరకు వదిలిపెట్టలేదు. వదిలించుకోవడానికి ఓ ప్లాన్ వేసిన కోచ్.. మేరీకోమ్‌ను రమ్మన్నారు. ఉత్సాహంగా వెళ్లిన మేరీని ఓ బల్ల మీద కూర్చోమని చెప్పేవారు. అలా కూర్చుని తన షూస్ సరి చేసుకుంటూ, ఎవరు ఎలా ప్రాక్టీస్ చేస్తున్నారో చూస్తూ ఉండేది. ఇక చాలు ఈ రోజుకి వెళ్లు అని కోచ్ చెప్పేవరకు కదిలేదు కాదు. ఇలా దాదాపు 20 రోజుల దాకా కథ నడుస్తూనే ఉంది. ఈలోపు అక్కడికి వచ్చేవారంతా ఒక్కొక్కరు మేరీకి పరిచయమయ్యారు. అందరూ పలకరించడం మొదలెట్టారు. కానీ, కోచ్ మాత్రం కరగలేదు. ఒకరోజు తనకు వెళ్లమని చెప్పడం మర్చిపోయారు ఇబోంచా సింగ్. అంతే కదలకుండా ఆ బల్ల మీదే అలాగే కూర్చుంది. ఎప్పుడో తన పని అంతా అయిపోయాక, మేరీకోమ్ సంగతి గుర్తొచ్చింది. అప్పటికే రాత్రి చాలా టైమ్ అయింది. వెంటనే, ఉందా లేదా అని చూస్తే.. అక్కడే ఆ బల్ల మీదే అలాగే కూర్చుని ఉన్న మేరీకోమ్ కనపడింది. ఆ క్షణంలో ఇబోంచాకు మేరీకోమ్ సంకల్ప బలం అర్థమైంది. ఆ ఓర్పుకు ఆయన కరిగిపోయారు. ఆ తర్వాతి రోజు నుంచే ప్రాక్టీస్ మొదలెట్టించారు. అదే కోచ్ మేరీకోమ్ పెళ్లి చేసుకున్నానని చెప్పడానికి వచ్చినప్పుడు.. సీరియస్‌గా రియాక్టయ్యారు. కెరీర్ పెరుగుతున్న సమయంలో పెళ్లి చేసుకోవడం ఏంటని క్లాసు తీసుకున్నారు. వారిద్దరి మధ్య పెద్ద వాదనే నడిచింది. మగ క్రీడాకారులకు లేని అభ్యంతరం తనకు ఎందుకని మేరీకోమ్ ప్రశ్నించింది. ప్రకృతిపరంగా స్త్రీ శరీర నిర్మాణం, ఆ ఫంక్షనింగ్ తేడా ఉంటాయని, దాని వల్ల శక్తి తగ్గిపోతుందని, కెరీర్ కోల్పోతావని కోచ్ హెచ్చరించారు. వాటన్నిటిని తాను అధిగమిస్తానని దృఢ సంకల్పంతో మేరీకోమ్ కోచ్‌కు స్పష్టం చేసింది. ఆమె పట్టుదల చూసి మరోసారి ఆశ్చర్యపోయారు ఇబోంచా సింగ్. మేరీకోమ్ నిర్ణయానికి తల వంచి, ఆమెకు కోచ్‌గా కొనసాగటమే కాదు, ఆ తర్వాతే ఎక్కువ విజయాలు సాధించటంతో.. మేరీకోమ్ వాదనే గెలిచింది.

అనుకుంటారు ఎవరైనా. మేరీకోమ్ విషయంలో కూడా అదే ఫీలయ్యారు. మొదటి రౌండ్లలో ఆమెపై పంచ్‌లు విసిరి, ఇక గెలుపును అందుకోవడం ఖాయమనే ఫీలింగ్‌లోకి వెళ్లిపోతారు. కాని దానికి సరిపడా స్టామినా మేరీకి ఫుల్లుగా ఉంది. పుట్టుకతోనే వచ్చిన పట్టుదల, సాధనతో రాటుదేలిన మొండితనం ఆమెకు దేన్నైనా తట్టుకునే శక్తిని ఇచ్చాయి. అందుకే సరిగ్గా ఆ సమయంలోనే మేరీ రివర్స్‌గేర్‌లో దాడికి దిగుతుంది. ఊహించని ఈ ట్విస్ట్‌తో ప్రత్యర్థి కన్‌ఫ్యూజన్‌లోకి వెళ్లిపోతారు. ఆ స్టేజ్‌లో ఉండగానే మేరీకోమ్ తన పని పూర్తి చేసేస్తుంది. అంటే కాంపిటీటర్‌ను కాన్ఫిడెన్స్ నుంచి ఓవర్ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకెళ్లి, ఆ తర్వాత కాన్ఫిడెన్సే లేకుండా చేయడమనే టెక్నిక్ ఇది. దీనిని మేరీకోమ్ సక్సెస్‌ఫుల్‌గా ఎగ్జిక్యూట్ చేసింది. చేస్తోంది.

ఇంతకు పదిరెట్లు

ముగ్గురు పిల్లలు, భర్తతో జీవిత చక్రం నడిపిస్తూనే 35 ఏళ్ల వయసున్న మహిళ ఆరోగ్యం, ఫిట్‌నెస్ జనరల్‌గా ఎలా ఉంటాయో మనం చూస్తూనే ఉన్నాం. కాల్షియమ్ లెవెల్స్ తగ్గిపోవడం, హార్మోన్స్ లెవెల్స్‌లో తేడాలూ... ఇలా రకరకాల సమస్యలు 30 దాటగానే మొదలవుతున్నాయి. అథ్లెటిక్స్‌లో ఉన్నవాళ్లు కూడా ఆ వయసు వచ్చేసరికి ఫైనాన్షియల్ వ్యవహారాలు చక్కబెట్టుకునే పనిలో పడిపోతున్నారు. ఇక అక్కడితో చాలు అనుకుని సరిపెట్టుకుంటున్నారు. అంతకంటే ముందుకు వెళ్లటం తమ వల్లకాదనే నిర్ణయానికి వచ్చేశారు. ఇలాంటి సిస్టమ్‌లో, అలాంటి వారి మధ్యలోనే బతుకుతున్న మేరీకోమ్ మాత్రం అందుకు భిన్నంగా ఎదురెళుతోంది. తన ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూనే, మరోవైపు ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే తన కెరీర్‌కు ఏ మాత్రం బ్రేక్ లేకుండా చూసుకుంటోంది. ఆమె సంకల్పం, పట్టుదలలే ఇందుకు కారణం. కానీ, ఆమె క్రీడా జీవితం మొదలు నుంచి చివరి వరకు తెలిసినవారెవరికీ అస్సలు ఆశ్చర్యమే కలగదు. ఎందుకంటే ఇంతకు పది రెట్లు కష్టాలు పడి మరీ బాక్సింగ్‌లో రాణించి రాణిలా నిలిచింది.

1983లో పుట్టిన మేరీకోమ్ 15 ఏళ్ల వయసులో బాక్సింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. బాక్సింగ్ మీద ఆసక్తి కాదు, తాను కూడా పేరు తెచ్చుకోవాలని, మారుమూల ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఉన్న తన కుటుంబానికి, తన ఊరికి పేరు తేవాలనేదే అసలైన కోరిక. మణిపూర్ బాక్సర్ డింకో సింగ్‌లా తన పేరు కూడా మార్మోగిపోవాలనేదే బలమైన కోరిక. ఆ బలమైన కోరిక తండ్రి ఆంక్షలను లెక్కచేయలేదు. బంధువుల ఆక్షేపణలను అసలు పట్టించుకోలేదు. ఆడదానివి ఆడదానికి అంటూ పదే పదే గుర్తు చేసి మరీ వెనక్కులాగాలని చూసినా, మేరీకోమ్ మాత్రం మొండిగా ముందుకే పోయింది. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో శిక్షణ కోసం వెళ్లి, కోచ్ కూడా 'నీ వల్ల కాదని' వెనక్కు పంపాలని చూసినా, పట్టిన పట్టు వీడలేదు.

బాక్సర్ అవడం కోసం మేరీకోమ్ చేసిన కఠోర శ్రమ ఇంతా అంతా కాదు. కిలోమీటర్లు కిలోమీటర్లు పరుగు పెట్టడం, బండరాళ్లను లాగడం.. తన మజిల్ స్ట్రెంగ్త్ పెంచుకోవడం.. ఇవన్నీ చేయడం

సంవత్సరం	పతకం	బరువు	పోటీలు	వేదిక
2005	స్వర్ణం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	కౌసింగ్, తైవాన్
2005	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	పొదోల్స్క్, రష్యా
2006	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	న్యూఢిల్లీ, భారత్
2006	స్వర్ణం	46	వీనస్ ఉమెన్స్ బాక్స్ కప్	వెస్లె, డెన్మార్క్
2008	స్వర్ణం	46	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	నింగ్‌బో, చైనా
2008	రజతం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	గువాహటి, భారత్
2009	స్వర్ణం	46	ఏషియన్ ఇండోర్ గేమ్స్	హనోయి, వియత్నామ్
2010	స్వర్ణం	48	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	బ్రిడ్జ్ టౌన్, బార్బడోస్
2010	స్వర్ణం	46	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	ఆస్తానా, కజకిస్తాన్
2010	కాంస్యం	51	ఏషియన్ గేమ్స్	గువాన్జుజు, చైనా
2011	స్వర్ణం	48	ఏషియన్ ఉమెన్స్ కప్	హైకు, చైనా
2012	స్వర్ణం	41	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	ఉలన్‌బేటర్, మంగోలియా
2012	కాంస్యం	51	సమ్మర్ ఒలింపిక్స్	లండన్, యుకె
2014	స్వర్ణం	51	ఏషియన్ గేమ్స్	ఇన్‌చియాన్, దక్షిణ కొరియా
2017	స్వర్ణం	48	ఏషియన్ ఉమెన్స్ చాంపియన్‌షిప్	హొచిమిన్ సిటీ, వియత్నామ్
2018	స్వర్ణం	45-48	కామన్‌వెల్త్ గేమ్స్	గోల్డ్‌కోస్ట్, ఆస్ట్రేలియా
2018	స్వర్ణం	45-48	ఏఐబిఏ ఉమెన్స్ వరల్డ్ చాంపియన్‌షిప్	న్యూఢిల్లీ, భారత్

ఒక ఎత్తు. ఇన్ని చేస్తూనే బరువును మెయిన్‌టెయిన్ చేయడం మరో ఎత్తు. ఇందుకు డైట్ చాలా ముఖ్యం. అన్నిటినీ పాటించింది. ఆడవారికి నెలలో మూడురోజులు రుతుస్రావంతో ఇబ్బందిపడే సమయం కూడా మేరీకోమ్ లెక్కలో లేదు. రోజువారీ ప్రక్రియలా చూసిందే తప్ప, ప్రాక్టీస్‌కు ఆటంకంగా ఏనాడూ భావించలేదు. ఎక్కడా ఏ లోపం లేకుండా, కోచ్ చెప్పింది తూచ తప్పకుండా ఫాలో అయి.. తన కెరీర్‌ను అత్యద్భుతంగా మలుచుకుంది.

ఓటమి.. గెలుపులు...

'నీకిక పెళ్లేం అవుతుంది' అని వచ్చే ప్రశ్నలకు సమాధానంగా కరోంగ్ కనపడ్డాడు. తన కెరీర్‌ను గౌరవించి, తనకు తోడుగా నిలబడేవాడు కావాలనుకుంది, అందుకు కరోంగ్ నిదర్శనంగా నిలిచాడు. నిలుస్తున్నాడు. పెళ్లయినా, ముగ్గురు పిల్లలు ఇలా వైవాహిక ప్రయాణంతో పాటు సమాంతరంగా తన క్రీడా జైత్రయాత్ర సాగుతుందంటే అందుకు భర్త కరోంగ్ ఇస్తున్న సహకారం ఎంతో విలువైనదనే చెప్పుకోవాలి.

ప్రతి క్రీడాకారుడు, క్రీడాకారిణికి కెరీర్‌లో ఆటుపోట్లు అనేవి సహజం. అలాగే మేరీకోమ్ కూడా కొన్నిసార్లు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. గెలిచినప్పుడు ఆకాశానికి ఎత్తినవారే.. ఇక మేరీకోమ్ పని అయిపోయింది. ఇంకో బాక్సర్‌ను మనం డెవలప్ చేసుకోవాలనే కామెంట్లు వచ్చాయి. 2009లో తన కంటే జూనియర్ చేతిలో ఓడిపోయినప్పుడు ఇదే పరిస్థితి ఎదురైంది. మేరీకోమ్ మాత్రం ఎవరినీ తనకు పోటీగా భావించలేదు.

రింగ్‌లో దిగాకే గెలవడమే లక్ష్యంగా బాక్సింగ్ చేసేది. తాను ఆ రోజు, ఆ ఆట ఎలా గెలవాలనేదే చూసేది అందుకే, ఈ రోజుకు కూడా చాంపియన్‌గా నిలుస్తోంది.

ఎస్.. ఐయామ్ రెడీ..!

మే 9, చైనా. ఫైనల్స్‌కు రంగం సిద్ధమైంది. మేరీకోమ్ మాత్రం ఇండియాకు ఫోన్లు చేస్తూనే ఉంది. మాట్లాడుతూనే ఉంది. ప్రాక్టీస్ మాత్రం విడిచిపెట్టలేదు. ప్రత్యర్థి సామాన్యురాలు కాదు. ఉత్తరకొరియాకు చెందిన కిమ్ మ్యోంగ్ సిమ్. అప్పటివరకు ఆమే చాంపియన్. ఆమెను ఓడించడం అంత సులభం కాదనే అందరూ అనుకుంటున్నారు. కోచ్ అప్పటికే అడిగారు మేరీకోమ్ "ఆర్ యూ రెడీ" అని. "ఎస్. ఐయామ్ రెడీ" అంది. కోచ్ మళ్లీ గట్టిగా అడిగాడు.. "నేను అడిగేది ఫిజికల్‌గా కాదు.. మెంటల్‌గా రెడీయేనా" అని... కళ్ల నిండా నీళ్లు తిరుగుతుంటే.. "యెస్ ఐ యామ్ రెడీ" అంటూ స్ట్రాంగ్‌గా బదులిచ్చింది మేరీ కోమ్. ఆ పట్టుదలకు కోచ్ కూడా కదిలిపోయాడు.

ఫైట్ మొదలైంది. హోరాహోరీగా సాగింది. కోచ్‌కు ఎక్కడా మేరీకోమ్ అటాకింగ్‌లో తేడా కనపడలేదు. మేరీకోమ్ అంతే. ఒకసారి రింగ్‌లోకి దిగగానే అన్నీ మర్చిపోతుంది. గెలుపు మాత్రమే గుర్తు పెట్టుకుంటుంది. పోటాపోటీగా సాగిన ఆ ఫైట్‌లో చివరికి మేరీకోమ్ 4-3 తేడాతో గెలిచింది. ఏషియన్ చాంపియన్‌షిప్‌లో మొదటిసారి స్వర్ణాన్ని గెలిచింది. అందరూ అభినందనలతో ముంచెత్తారు. మేరీకోమ్ మనసు మాత్రం ఇండియా. ఎప్పుడు వెళదామా, అనే ఉంది. బహుశా కుదిరితే ఎగిరి వచ్చేసేదేమో.

మే 11 కు చండీఘఢ్‌కు ఆఘమేఘాల మీద చేరుకుంది. నేరుగా ఆస్పత్రికి వెళ్లింది. అక్కడ ఆమె మూడున్నరేళ్ల కొడుకు ఖుప్‌నైవర్‌కు హార్ట్ సర్జరీ జరుగుతుంది. కాన్జెనిటల్ హార్ట్ డిసీజ్‌తో బాధపడుతున్న కొడుకుకు సర్జరీ చేయాలని ఎప్పుడో నిర్ణయించారు. ఆ సమయానికి ఉండాలంటే ఏషియన్‌కప్‌కు వెళ్లకూడదు. ఎందుకంటే సర్జరీ మామూలు విషయమేమీ కాదు. క్రిటికలే. అప్పటికే చాలా ఇబ్బంది పడుతున్న కొడుకును వదిలి ఏషియన్ గేమ్స్‌కు అతి కష్టం మీదే వెళ్లింది మేరీ కోమ్. అయినా గోల్డ్ గెలుచుకుంది. ఆమె కొడుకుకు సర్జరీ సక్సెస్‌ఫుల్‌గా పూర్తయింది. పడిన మానసిక వేదనంతా తీరిపోయేలా కొడుకును గుండెలకు హత్తుకుంది మేరీకోమ్. ఆమె భర్త మీడియాతో చెప్పాడు "మేం చాలాసేపు డిస్కస్ చేశాం. ఈ గేమ్స్‌కు వెళ్లాలా ఆగిపోవాలా అని. చివరకు వెళ్లాలని ఇద్దరం కలిసి నిర్ణయించాం. ఇంత బాధలోనూ తను గోల్డ్ మెడల్ సాధించి, తానెంత ధీరురాలో నిరూపించుకుంది".

ఏం గెలవబోతున్నారు?

ప్రభుత్వం మంచి ఉద్యోగాన్ని ఇచ్చింది. కెరీర్‌లో సాధించిన సంపాదనతో మంచి జీవితాన్ని మేరీకోమ్ సంపాదించింది. తన పిల్లలకు బంగారు భవిష్యత్‌కు ఇప్పుడే రెడ్ కార్పెట్ వేసేసింది. వాస్తవంగా చెప్పాలంటే జీవితంలో ఆమె సంపూర్ణ విజయం సాధించింది. మరొకరు అయితే వచ్చిన డబ్బును రెట్టింపు చేసుకోవడానికి వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి, ఆ దిశగా మెల్లగా తమ కెరీర్‌ను తిప్పుకునేవారు. లేదంటే కోచ్‌గా అవతారం ఎత్తేవారు. ఏ ప్రభుత్వ క్రీడా సంస్థల్లోనో మంచి పోస్టు సంపాదించుకునేవారు. కానీ, మేరీకోమ్‌కు బాక్సింగ్ మీద తృప్తి తీరలేదు. సాధించిన విజయాలు ఆమె క్రీడా దాహాన్ని తీర్చలేదు. అందుకే కఠోర శ్రమను కొనసాగిస్తూనే మరిన్ని విజయాలు సాధించేందుకు ఉవ్విళ్లూరుతోంది. ఈసారి జరిగే ఒలింపిక్స్‌లో స్వర్ణపతకమే లక్ష్యంగా ఇప్పటినుంచే కసరత్తు మొదలెట్టింది. ఎప్పుడైనా ఎదురైతే ఈసారి ఎక్కడ ఆడుతున్నారు, ఏం గెలవబోతున్నారని మాత్రమే అడగాలి, అంతేగాని వయసు ఎంత? ఇంకా ఆడతారా? లాంటి పిచ్చి ప్రశ్నలు వేయకూడదు. ఎందుకంటే ఆమె తన వయసు లెక్కేయడం ఎప్పుడో మానేసింది. పతకాలు మాత్రమే. ★



నచ్చనీ... నచ్చకపోనీ..!

'సోషల్' స్మార్ట్

మనిషి ఆశా జీవి. చిన్నదో, పెద్దదో కోరికే మనిషిని ముందుకు నడిపిస్తుందన్న వాస్తవాన్ని అంగీకరించక తప్పదు. ఏదైనా సాధించాలన్న కోరిక, తపన మనిషిలో ఉండటం ఎంతో అవసరం. కానీ, అవి వాస్తవానికి దగ్గరగా ఉన్నాయా? లేక అవాస్తవాలకు దగ్గరగా ఉన్నాయా అనేది నిరంతరం చూసుకోవాలి. మితిమీరిన కోర్కెల వల్ల మనిషి చెడు మార్గం పట్టే ప్రమాదం ఏర్పడుతుంది. నేడు మితిమీరిన ఈ కోర్కెలు అనేక రూపాల్లో సామాజిక మాధ్యమాల్లో మనకు కనపడుతున్నాయి.

అదెలా సాధ్యం..?

ఉదాహరణకు ఒకరు అందంగా ఉన్నారని అందరూ అనుకోవాలని ఎలా అనుకుంటారు? అలా కోరుకోవడం వల్ల ఏం వస్తుంది? ఒకరికి అందం అనిపించేది ఎదుటి వాళ్లకు కూడా అందంగా కనపడాలంటే అదెలా సాధ్యం? అంటే వాస్తవంకాలేని ఆకాంక్షల్ని కోరుతున్నారని అర్థం. నమ్మకానికి కూడా హద్దులుంటాయి. వాటిని దాటితే అసహనం వస్తుంది. జీవితాన్ని సాఫీగా కొనసాగించలేరు.

ఆహ్వానించాలి.. ఆలోచించాలి..

ఈ అవాస్తవిక అంచనాలు సామాజిక మాధ్యమాలలోనూ పెరిగిపోతున్నాయి. పోస్ట్ చేయగానే ఆ పోస్ట్‌కి 1000 లైక్స్, 500 కామెంట్స్ రావాలని ముందే అంచనా వేసుకోవడం రాకపోతే దిగులు పడటం. డిప్రెషన్‌లోకి వెళ్ళిపోవడం స్నేహితులకి ఫోన్లు చేసి ఎందుకు లైక్ చేయలేదని గొడవపెట్టుకోవడం అవసరమైతే స్నేహాన్ని వీడటం; నేను చెప్పేది మీకు నవ్వు తెప్పించవచ్చు కానీ, ఇలాంటి ఘటనలు నేడు సమాజంలో ఎన్నో జరుగుతూ ఉన్నాయి. ఒకరి అభిప్రాయాన్ని అందరూ ఆమోదం తెలపాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకోకూడదు. మనుషులు తమ ఆలోచనలు ఒక్కో సమయంలో ఒక్కోలాగ మార్చుకుంటారు. వారిలాగే ఆలోచించాలని వారే కరెక్ట్ అని అనుకోవడం అమాయకత్వమౌతుంది. ఒకరి అభిప్రాయాన్ని వ్యతిరేకించేవాళ్లు ఉంటారు. వాళ్ల అభిప్రాయాన్ని ఆహ్వానించాలి. ఎందుకు వ్యతిరేకత తెలుపుతున్నారు అనేది ఆలోచించాలి. సామాజిక మాధ్యమాలలో నేడు ఒకరి భావాలు ఒకరికి నచ్చకపోవడంతో ఎలాపడితే అలా ప్రవర్తిస్తూ ఎదుటివారి జీవితాల్లోకి ప్రవేశించి వారి వ్యక్తిత్వాని కించపరుస్తున్నారు. వ్యక్తిగత విషయాలను బహిరంగపరుస్తున్నారు. వ్యక్తిగతమైన విషయాలపై చర్చలు చేస్తున్నారు. ఎటిదుటివారి కూతురిపైనో, భార్యపైనో, తల్లిపై నో అసభ్యంగా పోస్ట్ పెడుతున్నారు. ఈ పద్ధతి సరైనది కాదు.

సరిపోతుందా..?

ఆశించడమే కాసేపు ఇక్కడ కోరిక అనుకుందాం. ఎవరైనా దేన్నైనా ఆశిస్తున్నప్పుడు అది సాధ్యమా? అసాధ్యమా? అనే ప్రశ్నవేసుకోవాలి. దేవుడా! నేను ఐ.ఏ.ఎస్ కావాలని కోరుకుంటే సరిపోతుందా! దానికి తగ్గ కృషిని చేయాలి కదా! కష్టపడకుండా వుంటే ఐ.ఏ.ఎస్ అవరు కదా! అలాగే ఎదుటి వారి నుండి ఆశిస్తున్నది ఏమిటి? ఎందుకు? అనే అంశాల పట్ల స్పష్టత ఉండాలి.

మనకు మనమే నచ్చం ...

సామాజిక మాధ్యమంలో ఒకరికి 1000 మంది స్నేహితులు ఉన్నారనుకుందాం. అందులో 999 మందికి నచ్చినా కనీసం ఒక్కరికైనా నచ్చకుండా వుండరు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఇది కూడా అవాస్తవిక ఉదాహరణ అవుతుందేమో! 1000 మందిలో ఎంతమందికి నచ్చుతారు అనేది కూడా ఊహించకూడదు. ఒక్కోసారి మనకు మనమే నచ్చం, మనం చేసే పని మనకు నచ్చదు కానీ, అవసరం అలా చేయిస్తుంది. ఉన్నట్టుండి ప్రపంచమంతా మంచిగా మారిపోవాలనుకోవడం. లేదా ప్రపంచంలో ఉన్నవారంతా

మనిషి జీవించడానికి కుటుంబం, సమాజంతోపాటు ప్రస్తుతం సామాజిక మాధ్యమాలూ ముఖ్య భూమికే పోషిస్తున్నాయని చెప్పవచ్చు. నేడు మనిషిని శాసిస్తున్న సామాజిక మాధ్యమాల వల్ల కొన్ని రుగ్మతలు బయటపడుతున్నాయి. తాను చెప్పిందే వినాలని, తనను అందరూ ఇష్టపడాలని, తాను పెడుతున్న పోస్టులకు సంబంధించి ఎలాంటి నెగిటివ్ కామెంట్స్ పెట్టినా జీర్ణించుకోలేని పరిస్థితులకు దిగజారిపోతున్నాడు. వాస్తవాన్ని గ్రహించలేక అన్‌రియలిస్టిక్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ సరిహద్దులో నిల్చున్నాడు.



మంచివారైపోవాలనుకోవడం... ఇలా ఏదేదో మాట్లాడుతుంటారు. ఇది చెప్పుకోడానికి బాగానే ఉంటుంది, అలా జరగాలనుకోవడంలో కూడా తప్పులేదు కానీ, అనుకున్నంత సులువైన పనేమి కాదు కదా! ఎందుకంటే ప్రపంచాన్ని ఒక్కరే కంట్రోల్ చేయాలని ఎప్పటికీ అనుకోకూడదు. మార్పు అనేది ప్రజల చైతన్యం ద్వారానే సాధ్యమని అర్థం చేసుకోవాలి. నేను ఇప్పుడు ఎలా ఉన్నానో అలానే జీవితాంతం ఉండాలి లేదా ఉండకూడదు అని అనుకోకూడదు. కొన్ని వ్యక్తిగతమైనవి ఉంటాయి కానీ, అన్నీ ఒకరికి అనుకూలంగాను, ప్రతికూలంగాను ఎప్పటికీ ఉండవు. అవకాశాలు అరచేతిలో పడాలనుకుంటే ఎలా? అవకాశాల కోసం వెతకాలి, కష్టపడాలి అప్పుడే అవకాశం లభిస్తుంది తర్వాత అవకాశాన్ని సఫలీకతం చేసుకోవడానికి కషి చేయాలి. ఒక ప్రణాళికాబద్ధంగా కష్ట పడితే అనుకున్నదాన్ని సాధించగలర అనేది అర్థం చేసుకోవాలి.

అంతా ఇతరులేనా ...

మనిషిని తరతరాలుగా పట్టి పీడిస్తున్న మరో సమస్య ఏమైనా ఉందంటే! అవి జరగనివి జరుగుతాయని అనుకోవడం. ఇతరులు తమకోసం ఏదో చేయాలని కోరుకోవడం. ఊహలంటే ఎవరికిష్టం ఉండదు కానీ, అవి కేవలం ఊహలు మాత్రమే. నిజాలు కాదు. కొన్ని ఊహలు నిజాలుగా ఎప్పటికీ మారలేవు. మరి అలాంటి ఊహల్లో బతికేవారు జీవితంలో ఎలా ముందుకు సాగగలరు. ఉదాహరణకు కొందరు 'దేవుడు నాతో మాట్లాడుతున్నాడని, దెయ్యం పక్కనే ఉందని' ఊహించుకుంటూ ఉంటారు. ఆ ఊహలకు అనుగుణంగా కొన్ని పుస్తకాలు కూడా వచ్చాయి. మనిషి గమనంలో పెట్టుకోవాల్సిందేంటంటే పుస్తకం ఓ కవో, రచయితో రాసినవే అని. సాధ్యాసాధ్యాలను అంచనా వేయకుండా ఊహించుకొని ఇతరులను కూడా తప్పుడు మార్గాన్ని అనుసరించేలా చేయడం వల్ల నష్టం జరుగుతుందే తప్ప దాని వల్ల ఎలాంటి ప్రయోజనం వుండదు. అపరిమితమైన ఊహలూ మనిషిని గందరగోళంలోకి నెట్టేస్తాయి. అయితే, ఊహలు కూడా ఊహించుకోకూడదా! అని అడగవచ్చు? ఊహించుకోవచ్చు తప్పులేదు. అవి వారివరకే పరిమితమయ్యేవిధంగా చూసుకోవాలి. వాస్తవాన్ని గ్రహించిన రోజు ఊహలతో పనేముంది.

అందరికీ స్వేచ్ఛ ఉంది ...

వస్తున్న సమస్యంతా సామాజిక మాధ్యమాల్లో నేనేమి చెప్పినా అందరూ వినాలి, అందరూ నాకు మాత్రమే జేజేలు కొట్టాలి. ఒకరు ప్రేమించే వ్యక్తి లేదా పూజించే దేవుడిని కూడా అందరూ నమ్మరు నమ్మాల్సిన అవసరం కూడా లేదు. ప్రతి మనిషికి స్వేచ్ఛ ఉంది. తనకు ఆలోచించుకునే మెదడూ ఉంది. పక్కవారిని ఇబ్బంది పెట్టకుండా ఉంటే చాలు. మరో పెద్ద సమస్య ఏంటంటే ఒకరెలా ఆలోచిస్తున్నారో అలానే అందరూ ఎందుకు ఆలోచించడం లేదనుకోవడం. లేదా వారు ఆలోచించేది ఇతరులకు ఎందుకు అర్థం కావడం లేదు. ఇవి చాలా .... సమస్యలు ఒకరి మెదడు లేదా అందులో జరిగే ఘర్షణ ఇతరులకు ఎలా అర్థమౌతుంది? వీలైతే వివరించడం లేదా వదిలేయడం. కొందరు విద్యార్థులు పరీక్షలు బాగానే రాసి ఉంటారు కాని ఫెయిల్ అవుతానేమో అనే అవాస్తవిక అంచనా వేసుకొని మదనపడిపోతుంటారు. పరీక్ష బాగారాసి ఉంటే తప్పకుండ పాస్ అవుతారు. జీవితపరీక్ష కూడా అంతే పనులు సక్రమంగా చేస్తే విజయం తప్పకుండా వస్తుంది. ఎక్కడైనా మన ప్రమేయం లేకుండా కొన్ని జరుగుతుంటాయి. అలాంటప్పుడు కుంగిపోకూడదు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చు.



నా కొడుకు నన్ను పువ్వుల్లో పెట్టుకొని చూసుకోవాలి, నా కూతురు నేను చెప్పినట్టే నడుచుకోవాలి. ప్రియురాలు నా పుట్టినరోజుకు అందరికంటే ముందే అభినందనలు తెలపాలి. నా డ్రెస్ బాగుందని కాలేజీలో అందరూ చెప్పాలి... ఇలా ప్రతిఒక్కరు ఎదుట వారి నుంచి ఏదో ఒకటి ఆకాంక్షిస్తుంటారు. ఎదుటివారి ప్రమేయం లేకుండా వారు ఏ పరిస్థితుల్లో ఉన్నారో ఆలోచించకుండా కోరుకోవడం తప్పే అవుతుంది. వారితోపాటు సమాజంలో మిగతా అందరూ వుండేటప్పుడు ఒక వ్యక్తి అనుకున్నట్లుగా అంతా జరగాలనుకోవడం అవివేకమే అవుతుంది. ఇంట్లో అయినా, సమాజంలో అయినా, సామాజిక మాధ్యమాల్లోనైనా చేసిన పనిలో స్వీయ విమర్శ పరిశీలన చేసుకోవడం ఎంతో అవసరం. ఒకరు చెప్పింది మరొకరు ఎంత వరకూ చేస్తున్నారో చూసుకోవాలి. మీరు చెప్పినట్టే చేస్తున్నానని వాదించడం అనవసరం అది జరగని పని. ఎందుకంటే ఇతరులు చెప్పింది వారి ఆలోచన. మీరు చేస్తుంది మీ ఆలోచనతో కాబట్టి కచ్చితంగా గీసిన గీతలాగ నడుచుకోలేకపోవచ్చు. ఆలోచనలు తప్పుగా వుంటే వాటిని సరిద్దిదాల్సిన వారు సరిదిద్దాలి. ఇలా వుండగలినప్పుడే తల్లి బిడ్డలు, భార్య భర్తలు, ఇలా ఏ బంధమైన సరే సజావుగా సాగిపోతుంది. మీ జీవితానికి సంబంధించిన విషయాలను మీరే స్వేచ్ఛగా ఆలోచించుకోండి. అదే స్వేచ్ఛను ఇతరులకూ కల్పించండి. ఈ అవాస్తవిక అంచనాలు నుండి బయటపడాలంటే మన ఆలోచనలను హద్దులో పెట్టుకోవాలి ఎవరి నుంచి ఏదీ అతిగా ఆశించకూడదు. ఏదైనా సాధించాలంటే మీకు మీరున్నారని మరవకండి. అభూతకల్పనలు జోలికి వెళ్ళకూడదు. వెళ్ళినా అవి కల్పనలే అనే వాస్తవాన్ని గ్రహించాలి. కల, అత్యాశ, ఊహ, అవాస్తవిక అంచనా ఇవన్ని వేర్వేరు. అన్నింటిని ఒక దగ్గర క్రోడీకరించి మళ్ళీ అవాస్తవిక అంచనాల జోలికి వెళ్లకండి.

- నిజాగ్ని

9700747280

వేగంగా పరుగెత్తే జంతువులెన్నున్నా అవి చిరుతకి పోటీ కావు. అందుకే వేగంగా పరుగెత్తేవారిని చిరుతపులితో పోల్చేస్తుంటారు. ఒక్క వేగంలోనే కాదు ఆహారం, వేట ఇలా చాలా విషయాల్లో అడవి జంతువులకు భిన్నంగా ఉంటుంది చిరుత. ఆ విశేషాలు డిసెంబర్ 4 అంతర్జాతీయ చిరుతపులుల దినోత్సవం సందర్భంగా మీ కోసం...



చిరుతతో చెలిమి

తెలుసా

- చిరుతలు గంటకు 70 కి.మీ. వేగంతో పరుగెడతాయి. మరి, వేటాడే సమయంలో వీటి వేగం ఎంతుంటుందో తెలుసా? గంటకు 113 కి.మీ.
- పులి, సింహం, జాగ్వర్, లెపర్డ్, చిరుత ఇవన్నీ 'బిగ్ క్యాట్' కుటుంబానికి చెందినవే.
- బిగ్ క్యాట్ కుటుంబంలో అత్యంత తక్కువ బరువుండే జంతువు చిరుతే. వీటి బరువు 45-60 కె.జిలు మాత్రమే.

- చిరుతలు 60 మైళ్ళ వేగాన్ని కేవలం మూడు సెకన్లలో చేరుకోగలవు.
- చిరుతలు సాధారణంగా వేటాడేది కుందేళ్ళు, అడవి జింకలు, ఇంపాలాస్ లాంటి చిన్న జంతువుల్నే.
- ఏసియాటిక్, టాంజానియన్, సౌత్ ఆఫ్రికన్ ఇలా చిరుతల్లో దాదాపు 36 రకాలున్నాయి.
- చిరుతల జీవిత కాలం 17-20 సంవత్సరాలు.
- చిరుతలు అద్భుతమైన కంటిచూపుని కలిగుంటాయి. ఇవి దాదాపు ఐదు కి.మీ దూరంలో ఉన్న ఆహారాన్ని కూడా పసిగడతాయి.
- రెండు కోట్ల సంవత్సరాల క్రితం నుంచే చిరుతలు పెద్దసంఖ్యలో ఆఫ్రికా ఖండంలో నివసించిన ఆధారాలు లభించాయి.
- జాగ్వర్, లెపర్డ్, చిరుత ఈ మూడింటినీ వాటి శరీరంపై ఉండే నల్లని మచ్చల ద్వారా గుర్తిస్తుంటారు. చిరుతలు వలయాకారంలో నల్లని మచ్చల్ని కలిగుంటాయి.
- అన్ని జంతువుల్లా చిరుతల పంజా పదునుగా ఉండదు. చాలా మొద్దు బారి ఉంటుంది. అందుకే ఇవి అడవి దుప్పి లాంటి పెద్ద పెద్ద జంతువుల్ని ఒంటరిగా వేటాడవు.
- చిరుతలు అత్యంత వేగంగా పరుగెత్తడమే కాదు, అవి త్వరగా అలసిపోతాయి కూడా. అందుకే అవి వేటలో అలుపు వచ్చేలోపే వాటి పరుగు వేగాన్ని ఒక్కసారిగా పెంచేస్తుంటాయి.
- సింహం, లెపర్డ్, జాగ్వర్ ఇవన్నీ సాధారణంగా రాత్రి సమయాల్లో మాత్రమే ఎక్కువగా వేటాడతాయి. కానీ కేవలం చిరుతలే పగటి పూట వేటాడతాయి.
- చిరుత పులుల కంటికి ఇరువైపులా వెడల్పాటి నల్లటి చారలుంటాయి. సూర్యకిరణాల వేడి నుంచి వాటి కళ్ళను కాపాడటంతోపాటు అత్యంత దూరంగా ఉండే వాటిని చూసేందుకు ఇవి తోడ్పతాయనేది కొన్ని పరిశోధనల్లో తేలింది.
- చిరుతలు ఒక్కసారి నీరు తాగాక మళ్ళీ మూడు నాలుగు రోజుల వరకూ నీటిని తీసుకోవు.
- వేటాడే సమయంలో చిరుత నిమిషానికి 150 సార్లు ఊపిరితీసుకుంటుంది.
- ఇతర పెద్ద జంతువుల్లా చిరుతలు గర్జించలేవు. ఇవి కేవలం గుర్రు పెడతాయంతే.
- చిరుతలు వేటాడేటప్పుడు ఒక్క ఉదుటున 16000 అడుగుల దూరం ఎగిరి ప్రత్యర్థిపై దాడిచేయగలవు.
- చిరుతలు ఒకప్పుడు మధ్యప్రాచ్య దేశాలతోపాటు, ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో మనుగడ సాగించాయి.
- ప్రపంచవ్యాప్తంగా చిరుతల సంఖ్య కేవలం 9000-12000. ప్రస్తుతం ఇవి ఎక్కువ సంఖ్యలో ఉంది ఒక్క సబ్ సహారా ఆఫ్రికాలో మాత్రమే.
- మనుషుల్లో ప్రతి ఇద్దరూ ఒకే రూపాన్ని ఎలా పోలుండరో చిరుతలు కూడా అలా ఒకదాన్నొకటి పోలుండవట. మరి వీటిలో ఈ పోలికల వ్యత్యాసాన్ని కనిపెట్టేది ఎలానో తెలుసా? వాటి శరీరంపై ఉండే నల్లని మచ్చల ద్వారానే. అంటే ఏ ఒక్క చిరుత పులీ ఒకే మాదిరి మచ్చల్ని కలిగుండవు.
- పులులు, సింహాల్లాగా చిరుతలు చెట్లెక్కలేవు.
- చిరుతల్లో పిల్లల సంరక్షణ బాధ్యతల్ని చూసుకునేవి ఆడ చిరుతలే. ఇవి దాదాపు ఏడాదిపాటు ఒంటరిగానే పిల్లల్ని సంరక్షిస్తాయి. అందుకే చిరుతలు వేటాడే సమయంలో వాటి పిల్లల్ని దట్టంగా ఉండే పొదల్లో దాచేస్తుంటాయట.
- మొఘల్ చక్రవర్తి హిందుస్తాన్‌ను పాలించిన కాలంలో (1500-1605) తన వద్ద దాదాపు వెయ్యి చిరుతలుండేవట.
- మనిషి రకరకాల అడవి జంతువులతో చెలిమి చేయడం గురించి వినే ఉంటారు. అలా క్రీ.పూ 3000 సంవత్సరం నాటికే సుమేరియన్‌లు చిరుతలతో చెలిమిచేయడం మొదలు పెట్టారు. వాటిని ఎక్కువగా వేట కోసం ఉపయోగించేవారు.

ప్రత్యేకం

గాల్లోకి ఎగురుదామా!

అద్భుతమైన ద్వీపాలు, ప్రతిరోజూ కనపడే ఇంద్రధనస్సు, స్వచ్ఛమైన నీరు, జల
అందాలు తారసపడే ప్రాంతాలవి. అద్భుతమైన ఆ గమ్యాల్ని చేరుకోవడానికి వి
అప్పడా ప్రయాణం మరింత ఉల్లాసాన్నిస్తుంది. అలాంటి కొన్ని ప్ర
చేరుకోవాలో చూద్దాం. అక్కడ చూడదగ్గ వింతలూ విశేషాలూ
తెలుసుకుందాం. డిసెంబర్ 7 సివిల్ ఏవియేషన్ డే సందర్భం
లేక హెలికాప్టర్ ద్వారా మాత్రమే వెళ్లగలిగే ప్రాంతాలకు ఓ
ఎగిరి వద్దామా..!?

ఉత్తర అమెరికాలోని రెయిన్బో బే అక్కడ ప్రధాన రహదారికి 180 మైళ్ల దూరంగా ఓ మారుమూలన ఉంది. ఈ రెయిన్బో బే అలాస్కాలో ఉన్న అతి పెద్ద సరస్సు. ఎక్కడైనా సరే అరుదుగా ఇంద్రధనస్సును చూస్తాం. కాని ఇక్కడ అలాకాదు. ప్రతిరోజూ ఉదయాన్నే ఇంద్రధనస్సు కనిపిస్తుంది. దాన్ని ఎంతో దగ్గరగా చూడొచ్చు. ఒకపక్క ఉవ్వెత్తున ఎగిసిపడే సముద్రపు అలలు, మరో పక్క అడవిప్రాంతం, ఇంకో పక్క ఎత్తయిన కొండల్ని కలిగుండడమే ఈ ప్రాంతం ప్రత్యేకత. దీన్ని చూడడానికి అక్కడకు వచ్చినవారంతా ఒక రోజు రాత్రి బస చేయాల్సిందే. అందుకోసం కొన్ని ప్రత్యేకమైన ఫిషింగ్ లాడ్జీలు ఉన్నాయక్కడ. ఆ మారుమూల ప్రాంతానికి చేరే మార్గమంతా మంచుతో కప్పబడి ఉంటుంది. ఆ అందాలను కెమెరాల్లో బంధించకుండా ఉండలేం. చేపలు పట్టేందుకు, హైకింగ్ చేసేందుకు ఎంతో వీలుగా ఉంటుందీ ప్రాంతం. ఉదయాన్నే కనబడే ఇంద్రధనస్సుతోపాటు మార్గమధ్యంలో కనబడే ప్రకృతి అందాల్ని వీక్షించడం కనుల పండువుగా ఉంటుంది. ఇక ఈ ప్రాంతాన్ని చేరుకోడానికి ఫ్లెడ్రోబేలో ప్రయాణించడం ద్వారా మాత్రమే సాధ్యం.

అతి చిన్న ద్వీపం

ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ద్వీపాల గురించి వినే ఉంటారు. మరి వాటిలో అతి చిన్న ద్వీపం ఏదో తెలుసా? దాని పేరు నౌరు. 1968లో ఇదొక ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు. దాదాపు 13500 మంది జనాభా ఉన్న ఈ ద్వీపానికి సందర్శకులు రావడమూ తక్కువే. వారానికి రెండు సార్లు విమాన సదుపాయం ఉంటుంది. హెలీకాప్టర్లతోనూ నౌరుకు చేరుకోవచ్చు. అక్కడ కొంత ప్రాంతం తెల్లటి ఇసుక తీరాలతో ఉంటుంది. ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిల్యాండ్‌కు నౌరు ద్వీపంపై అధికారాలున్నా ప్రత్యేక అధికారాలు మాత్రం ఆస్ట్రేలియాకే ఉన్నాయి. అక్కడ నూతనంగా ఫాస్పేట్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి బ్రిటీషు కమిషన్ యాక్టు ప్రకారం ఆస్ట్రేలియాకు, న్యూజిల్యాండ్‌కు ఉమ్మడిగా అవకాశమిచ్చింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో చెల్లాచెదురుగా పడివున్న అవశేషాల్ని అక్కడ చూడొచ్చు.

నాటి రాజధాని నగరం

మాల్దీవుల్లోని రాస్‌దూ ద్వీపానికి ఎక్కువగా స్నార్కెలింగ్ కోసం వస్తుంటారు. ఈ ద్వీపం అలీఫ్ అలిఫ్ అటాల్ పాలనలో రాజధానిగా ఉంది. ప్రపంచంలోనే మాల్దీవుల అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఇదొకటి. ఈ నగరం మాలే అటోల్‌కు దక్షిణాన ఉంది. మాలే నగర కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండు ద్వీపాలున్నాయి. పురాతన రాజ వంశీకులు పాలించిన కింగ్స్ ఐలాండ్‌లో ప్యాలెస్ ఉంది. ఆ నగరాన్ని మహల్, రాయల్ ప్యాలెస్ అని పిలుస్తారు. 1968లో రాచరికం రద్దు చేసిన తర్వాత నగరాన్ని అధ్యక్షుడు ఇబ్రహీం నాసిర్ పాలనలో పునర్నిర్మించారు. అక్కడ ప్రకృతి ఎంతో శోభాయమానంగా వుంటుంది. మధ్యలో పచ్చటి చెట్లు, స్వచ్ఛమైన నీరు, చుట్టూ తెల్లటి ఇసుకతో ఉంటుందీ దీవి.

ఈ ప్రదేశాల పర్యాటకం కేవలం వీక్షించటానికి, మానసికానందానికి మాత్రమే కాదు. చాలామంది చదువు, ఉద్యోగం, పరిశోధనలు చేయడానికీ వెళుతుంటారు. వెళ్లగలిగినవారికి ఈ ప్రత్యేక ప్రదేశాల సందర్శనం ఒక జీవిత కాల మధురానుభూతి! ఎప్పటికీ గుర్తుండిపోయే ఓ మధుర స్మృతి!

- వర్ధని

రాశులు... ఇలా ఎన్నో ప్రకృతి
మానం ఒక్కటే మార్గమైతే...
శేశాలను ఎలా
ఏమిటో
గా ప్లేన్
సారి



జీవ వైవిధ్యానికి కేరాఫ్

ఈ భూమ్మీద జీవవైవిధ్యాన్ని చూడాలంటే గాలాపగోస్‌ను సందర్శించాల్సిందే. ఈక్విడార్ తీరం నుంచి 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది గాలాపగోస్ ద్వీపం. అక్కడ మొత్తం 127 ద్వీపాలున్నాయి. వీటిని జీవితంలో ఒకసారైనా సందర్శించాల్సిందే. అత్యంత అరుదైన వన్య ప్రాణులకు ఆవాసంగా ఈ ప్రాంతాన్ని యునెస్కో స్వయంగా వర్ణించింది. అక్కడ పెద్ద తాబేళ్లు ,ఎన్నో అరుదైన రకాల జలరాసులు తారసపడతాయి. ప్రయివేటు విమానంలో అక్కడికి వెళ్లేందుకు బాల్టా విమానాశ్రయానికి వెళ్లాలి. ఆ ద్వీపాల్లో ఉండే రకరకాల జలచరాలపై నిత్యం పరిశోధనలు చేస్తుంటారు. ఓ పక్క పరిశోధకులు మరో పక్క పర్యాటకులతో ఆ ప్రదేశం నిత్యం జనసంద్రంగా ఉంటుంది. ఆ వాతావరణం పెద్దలూ, పిల్లలూ అందరికీ అనుకూలంగా ఉంటుంది. అవకాశం ఉన్న మేరకు ఒకసారి వచ్చిన వారే మళ్లీ మళ్లీ సందర్శిస్తుంటారు.

ఏడాదికి 800 మందే..

అత్యంత అరుదైన విమాన ప్రయాణాల్లో దక్షిణ ఆఫ్రికాలోని స్కెలెటన్ కోస్ట్ ప్రయాణం ఒకటి. ఆ ప్రాంతాన్ని సందర్శించడానికి ఏడాదికి 800 మందిని మాత్రమే అనుమతిస్తారు. అందుకే, అక్కడకు వెళ్లే అవకాశం కోసం ఎదురుచూసేవాళ్లూ ఎక్కువ. అక్కడికి నమీబియాలోని సఫారీ విమానం ద్వారా మాత్రమే చేరుకోగలం. ఓపక్క చెల్లాచెదురైన ఓడలు, సముద్ర జీవుల అస్థిపంజరాలు పడి ఉంటాయి. ఓ మారుమూల ప్రాంతంగా ఉండే స్కెలెట్ కోస్ట్‌ను స్థానిక నమీబియా బుష్‌మెన్ తెగవారు 'The Land God made in anger' గా పిలుస్తుంటారు.

లేడీ ఎలియట్ ద్వీపం

ప్రకృతి సహజ సిద్ధ అందాలను కొన్నిటిని వీక్షించాలంటే జీవితంలో అద్భుతమైన ప్రదేశాలను సందర్శించాల్సిందే. అందుకు ఆసక్తితోపాటు సాహసాలూ చేయక తప్పదు. అలాంటి వాటికి కేరాఫ్ ఆస్ట్రేలియాలోని లేడీ ఎలియట్ ద్వీపం. బండ్‌బర్గ్‌కు ఈశాన్యంవైపుగా 80 కిలోమీటర్ల దూరంలో ఉందీ సుందర ద్వీపం. స్వచ్ఛమైన నీటిని కలిగుండే ఈ ద్వీపంలో సుమారు 1200 రకాల సముద్ర జాతులు ఉంటాయి. అక్కడకు చేరుకోవాలంటే హెలికాప్టర్లో మాత్రమే వెళ్లగలం. ఆ ద్వీపానికి చేరుకున్నాక ఈ ప్రాంతం మొత్తం చూడ్డానికి కాలి మార్గంలో దాదాపు గంట పడుతుంది. 100 చదరపు ఎకరాల విస్తీర్ణంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందీ ద్వీపం.

వారానికి మూడుసార్లే

గ్రీన్ ల్యాండ్‌లోని ఇట్టోక్వార్‌టూర్‌మిట సందర్శన ఓ అద్భుతం. అక్కడ ధృవపు ఎలుగుబంట్లని సందర్శించవచ్చు. వారానికి మూడుసార్లు విమానం ద్వారా ప్రయాణం చేసే సదుపాయం ఉంది. మనోహరమైన వాతావరణానికి ఎంతో పులకితులమవుతారు. అక్కడ డాగ్ స్లైడింగ్, చేపలు పట్టడం ఎంతో ఆనందాన్నిస్తాయి. మంచుతో కప్పబడి ఉండే ఆ ప్రాంతంలో ఎక్కువ సేపు గడపాలంటే ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. సూర్యకాంతి వెలుతురు నేలపై పడి పరివర్తన చెందుతుంటుంది. ఆ కిరణాల్ని ఎక్కువ సేపు చూడలేని కారణంగా అక్కడికి వెళ్ళేవారు తప్పనిసరిగా గాగుల్స్‌ను పెట్టుకుంటారు. ఈ ప్రాంతాన్ని చుట్టిరావాలంటే ప్రత్యేకమైన ఉన్ని దుస్తులనూ తీసుకెళ్లాల్సిందే. అన్ని కాలాల్లో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందీ ప్రాంతం.

- దాసరి సుబ్రహ్మణ్యేశ్వరరావు
9493033534

కథ

అక్కడే...!



నాన్న అప్పటికి హాస్పిటల్‌లో జాయినై వారంరోజులైంది. లివర్ పూర్తిగా పాడైపోయింది. మరో రెండుమూడు రోజులకు మించి బతకరని డాక్టర్లు తేల్చేశారు. మొదటి రెండురోజులూ ఆ ఐసీయూ గదిలోకి వెళ్ళడానికి నాకు ఇబ్బందిగా అనిపించలేదు. కానీ, నాన్నకు నేను ప్రమాణం చేశాక, ఇప్పుడు ఆ గదిలోకి వెళ్ళాలంటే మాత్రం భయమేస్తోంది. కానీ తప్పదు. మెల్లగా ఆ గదిలోకి వెళ్ళాను. ఆ స్థితిలోనూ నాన్న నావంక బేలగా చూశారు. ఆయన కళ్ళల్లో ఒక్కటే ప్రశ్న 'నువ్వుచేయగలవా?'

• • •

పెదవులు బిగబట్టాను. 'మాట ఇచ్చినప్పుడు చాలా సులభం అనిపించింది. ప్రయత్నం ప్రారంభించగానే ఎంత కష్టమో అర్థమైపోయింది. చేయగలనన్న నమ్మకం నాకు మెల్లగా తగ్గిపోతోంది. 'మరో రోజో, రెండురోజులలో! నేనెంతో ఇష్టపడే నాన్న నన్ను... ఊహు... ఈ లోకమే వదిలి వెళ్ళిపోతారు'. డాక్టర్లు ఆ విషయం తేల్చి చెప్పేశారు.

నాన్న నాకు జీవితంలో అన్నీ సమకూర్చి ఇచ్చారు కానీ, ఏనాడూ ఏదీ అడగలేదు. చనిపోతారని తెలిశాక ఒక్కకోరిక, ఒకేఒక్క కోరిక కోరారు. 'ఏరా నవీన్, నేను చనిపోతే నా శవాన్ని, మీ అమ్మ సమాధి పక్కనే ఖననం చేయగలవా?'

అది ఆయన కోరినప్పుడు చాలా చిన్న కోరికలా అనిపించింది. అందుకే దానికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వకుండా 'అలా అనకు నాన్నా... మీకేం కాదు' అంటూ తనకు బతుకు మీద భరోసా ఇచ్చే ప్రయత్నం చేశాను. 'నాకు ఇప్పుడేమవుతుందో, రేపేమవుతుందో అన్న భయం లేదురా, ఎప్పుడు, ఎలా జరిగినా చివరికి మీ అమ్మ వద్దకే చేరుకోవాలనే కోరిక మాత్రమే మిగిలింది. నేను వెళ్ళిపోయాక నాకేంకావాలో నిన్నడుగుతున్నా. నువ్వు నాకు కావలసింది చేయగలవా?'. 'తప్పకుండా చేస్తాను నాన్నా'. మూడు రోజుల క్రితం నాన్నకు మాటిచ్చాను. మర్నాటి నుంచీ ఆయన నన్ను మరింత పరిశీలనగా చూడటం మొదలుపెట్టారు. రెండో రోజు నా ముఖంలో నిరాశ కదలాడటం ఆయన గమనించినట్టున్నారు. అందుకే అడిగేశారు 'నేను అడిగింది చేయగలవా?' అని. 'ఆ ప్రయత్నంలోనే ఉన్నాను నాన్నా'. ఆయనకు విషయం కొంత వరకూ అర్థమైనట్టుంది. మౌనంగా ఉండిపోయారు. కానీ, నాకేసి ఆర్తిగా చూడటం మానలేదు. ఒకవైపు ప్రాణాలు పోబోతున్నాయని తెలుస్తూనే ఉంది. మనిషి అప్పుడప్పుడు అపస్మారకంలోకి వెళ్ళి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూనే ఉన్నారు. కానీ, కాసింత తెలివి వచ్చినా, నాకేసి అలా ప్రశ్నకు జవాబు కోసమే ఎదురుచూస్తున్నారు.

• • •

ఐసీయూలో నుంచి నెమ్మదిగా బయటకు నడిచాను. కారిడార్‌లో నాకోసమే ఎదురుచూస్తున్న ప్రమద్వర నా ముఖం చూసి అడిగింది 'ఏంటీ, ఆయన అడిగిన దాని గురించే ఆలోచిస్తూ బాధపడుతున్నారా?' అవును, కాదుల మధ్య తలాడించాను. ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుందన్నట్టు ఆమె అంది. 'చేస్తానన్నారు కదా! చేస్తాననే చెప్పండి. అదే భ్రమలో ఆయనను పోనివ్వండి. పోయాక ఏం జరిగిందన్నది ఆయనకు తెలియదు కదా! మనం చెయ్యాల్సిందేదో ఇక్కడే చేద్దాం.'

నేను మా ఆవిడకేసి నిరాభావంగా చూశాను. మనుషుల్ని మోసం చేయడం అలవాటై పోయింది. చివరికి శవాలను కూడా మోసంచేయడం!. నేనేం మాట్లాడక పోయేసరికి తను కాస్త ఈసడింపుగా తల పక్కకు తిప్పుకుని తనపిల్లల దగ్గరకెళ్ళి అక్కడే ఉన్న కుర్చీలో కూర్చుండి పోయింది. నిన్నటి నుంచీ చేసిన నా ప్రయత్నాలను గుర్తుచేసుకుంటూ అలా నిలబడిపోయాను. విన్నప్పుడు చాలా చిన్న విషయంలా అనిపించింది. శవాన్ని ఓ పల్లెకు చేర్చి ఆయన కోరుకున్నచోట పూడ్చిపెట్టడం! అది నాన్న మాస్టారుగా ఉద్యోగం చేసిన ఊరు. నేను పుట్టిపెరిగిందీ ఆ పల్లెలోనే! ఆరేళ్ళ క్రితం వరకూ నాన్న, అమ్మతో కలసి ఆ ఊళ్ళోనే ఉండేవారు. అమ్మ చనిపోయాక తనను ఒంటరిగా ఉంచడం ఇష్టం లేక హైదరాబాద్ తీసుకొచ్చేశాను. ఆ ఊరు సిటీకి ఆరువందల కిలోమీటర్ల దూరంలో ఉంది. అంబులెన్స్‌లో ఆ ఊరికి శవాన్ని తీసుకెళ్ళడం పెద్ద కష్టంకాదు. కానీ, శవాన్ని తిన్నగా స్మశానానికి తీసుకెళ్ళలేం. అలా చేయకూడదని పెద్దలు చెప్తుంటారు. ఏదో ఇంట్లో దించి అక్కడి నుంచి ఊరేగింపుగా శ్మశానానికి తీసుకెళ్ళాలి.

• • •

ఒకప్పుడు ఆ ఊళ్ళో మాకు బంధుమిత్రులు ఎక్కువగానే ఉండేవారు. కానీ నేనుహైదరాబాద్ వచ్చేశాక వాళ్ళతో రిలేషన్స్ మెయిన్‌టెయిన్ చేయలేకపోయాను. అందులోనూ దూరపు వరసైనా... పెదనాన్న, పిన్ని అంటూ వరుసలు కలిపి ఆప్యాయంగా మాట్లాడుకున్న ఆ తరంవాళ్ళు వెళ్లిపోయారు. ఇప్పుడు పొరుగింటితో కూడా సంబంధం అవసరంలేదనుకుని టీవీ, మొబైల్‌ఫోన్‌లతో గడిపే మనుషులు ఎక్కువైపోయారు. ఇలాంటి పరిస్థితిలో శవాన్ని తమ ఇంటి నుంచి సాగనంపే వాళ్ళెవరు!? ఆ ఊళ్ళో నాకున్న బంధుమిత్రులను గుర్తుచేసుకున్నాను.

వాళ్ళలో నాకు మొదటగా గుర్తొచ్చింది... మా బాబాయి కొడుకు వీరమోహన్.

• • •

ఈ మధ్య కాలంలో వాడికి కనీసం ఫోన్ కూడా చేయలేదు. రెండేళ్ళ క్రితం వాళ్ళ అమ్మాయి పెళ్ళికి పిలవడానికి వచ్చాడు. బాగా బిజీగా ఉండటంతో పెళ్ళికి వెళ్ళలేకపోయాను. బిజీ.. మనుషులతో అనుబంధాలను కాపాడుకోవడం కన్నా ఇతరత్రా బిజీలు మనిషికి ఎక్కువైపోయాయి. నేనూ అందుకు అతీతుణ్ని కాను. అందుకే వాడికి ఫోన్ చేయాలంటే కాస్త ఇబ్బందిగా అనిపించింది. కానీ, తప్పదు కాబట్టి చేశాను. 'నాన్న ఒకే ఒక ఆఖరి కోరిక చెప్పి.. తన మరణానంతరం అక్కడికి తీసుకొస్తానన్నాను. మీ ఇంటి నుంచి నాన్నను సాగనంపుదాం' అని అడిగాను.

• • •

'ఒక అరగంట ఆగి ఫోన్‌చెయ్యి' అన్నాడు వాడు. అరగంటాగి ఫోన్ చేశాక, అప్పటికే కుటుంబసభ్యులతో మాట్లాడాడేమో, విషయం వివరించాడు. 'సారీ అన్నయ్యా! ఈ వారం లోనే మా పెద్దమ్మాయీ, అల్లుడూ ఆస్ట్రేలియా నుంచి వస్తున్నారు. వాళ్ళు ఇంట్లో ఉన్నప్పుడు ఈ కార్యక్రమం అంటే బాగా ఇబ్బందిగా ఉంటుంది అంటున్నారు. అందులోనూ అమ్మాయికి సంవత్సరం బాబు... ఏమనుకోకు' అన్నాడు. జీవితంలో ఏ విషయంలోనూ తిరస్కారం భరించలేని స్థితి నాదని నా ఉద్దేశం. నన్నునేను కంట్రోల్ చేసుకునేందుకు ప్రయత్నించాను. తిరస్కారం తాలూకు అవమానాన్ని మించిన భయం మొదటిసారి కలిగింది. నేను సులభంగా చేయగలననుకున్నది చేయడం చాలా కష్టమా? ఆ ఊళ్ళో వాడొక్కడే కాదు... నేను పుట్టి పెరిగిన ఊళ్ళో నాన్నను మా ఇంటి నుంచి స్మశానానికి సాగనంపడానికి నాకంటూ ఎవరూ లేరా? అనిపించింది, ఇలా ఆలోచించవలసిన అవసరం చాలామందికి రాదేమో! ఒక్కసారి ఆలోచిస్తే, మనకంటూ ఎవరైనా మిగిలి ఉన్నారో, లేదో అర్థమవుతుంది. అలా ఆలోచనల్లో పడిన నాకు నా ఫ్రెండ్ రఘు గుర్తుకొచ్చాడు. మా నాన్న కాయాన్ని వాడి ఇంటి నుంచి స్మశానానికి సాగనంపడానికి వాడు ఒప్పుకుంటాడనే అనుకున్నాను. వాడికి ఫోన్ చేసి విషయం చెప్పాను.

వాడు 'సారీ' నవీన్ అంటూ, ఏవేవో కారణాలు వివరించాడు. సాటిజీవిని ఇష్టంగానైనా, కష్టంగానైనా భరించగలిగే మనిషి, పార్థివ దేహాన్ని ఏవిధంగానూ భరించలేడన్న నిజం నాకర్థమయింది. చాలా బాధగా అనిపించింది.

బాధ కన్నా కర్తవ్యం నన్ను భయపెట్టసాగింది. ఎలా..? ఎలా..? ఆయన బేలచూపులే నాకు గుర్తుకొస్తున్నాయి. ఎంతో గొప్పస్థితిలో ఉన్నాననుకున్న నేను, నాన్న కోరిన ఆఖరి చిన్న కోరికను తీర్చలేకపోవడమా?... బాధగా ఉంది... భయమేస్తోంది. నా మీద నాకే జాలి కలుగుతోంది. అలా ఆలోచిస్తుంటే రామ్మోహన్ గుర్తుకొచ్చాడు. తను నాకు క్లాస్ మేటేగానీ ఎప్పుడూ అంత క్లోజ్‌గా ఉండలేదు. కాకపోతే తను సేవాకార్యక్రమాల్లో చురుగ్గా ఉంటాడని తెలుసు. రామ్మోహన్‌కి ఫోన్‌చేశాను. ఒక విధంగా అతడిని బ్రతిమలాడుకుంటున్నట్టుగా మాట్లాడాను. 'ఇది నాన్నగారి ఒకే ఒక కోరిక రామ్మోహన్! చాలా చిన్న కోరికే అనుకున్నాను. కానీ, అది చాలా పెద్ద కోరిక అనీ, నా శక్తికి మించినదనీ ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. మర్చిపోయిన పుట్టినఊరి మట్టిలో కలవడం



ఎంతకష్టమో అర్థమవుతోంది. ఇందులో నాన్న తప్పేంలేదు. నేనే బలవంతంగా ఆ ఊరితో ఆయనకు సంబంధాలు తెంచేశాను. ఇల్లు అమ్మొద్దన్నా, 'మనం ఆ ఊరు వెళ్తామా ఏంటి?' అంటూ అవసరం లేకున్నా ఇంటిని అమ్మేశాను. కొత్త రిలేషన్స్ మధ్య పాత బంధుమిత్రులను పట్టించుకోవటం మానేశాను. ఇప్పుడు ఆ పల్లె జ్ఞాపకాలే తప్ప ఏ విధమైన బంధం లేకపోయింది. చివరికి నాన్నను మరణానంతరం ఆ ఊరికి తీసుకొచ్చి సంప్రదాయ బద్ధంగా సాగనంపడానికి కూడా అవకాశం లేకుండా పోయింది."

• • •

నా మాటకు వాడు కదిలిపోయినట్టున్నాడు. 'సరే, ఓ పని చేస్తాను. ఊరి ప్రెసిడెంట్‌ని అడిగి కాసేపు శవాన్ని పంచాయతీ ఆఫీసులో ఉంచుదాం. అక్కడి నుంచి ఊరేగింపుగా శ్మశానానికి తీసుకెళ్దాం. అంతకుమించి మరో మార్గంలేదు. ప్రముఖ నాయకులను పార్టీ కార్యాలయంలో కాసేపు ఉంచినట్టు... అలా ఆయనను సాగనంపాలి' అని సలహా ఇచ్చాడు. తను కోరుకున్నచోటుకు నాన్న చేరబోతున్నాడని నేను చెప్పకుండానే.... అరగంట తర్వాత డాక్టర్ మా దగ్గరకు వచ్చి డెత్ కన్‌ఫర్మ్ చేశాడు.

• • •

అంబులెన్స్ పల్లెను సమీపిస్తోంది. వెనుకే కారులో నాకుటుంబంతో నేను ఫాలో అవుతున్నాను. హైదరాబాద్‌లో ఉన్న నా సర్కిల్ నుంచి ఫోన్స్ వస్తూనే ఉన్నాయి.

'ఇప్పుడే విషయం తెలిసింది. ఎలా జరిగింది? సారీ, అంతదూరం రాలేకపోతున్నాను. ఇక్కడికి రాగానే ఇంటికొచ్చి కలుస్తాను.' కమ్యూనికేషన్ పెరిగిన ఈ కాలంలో ఈ తరహా ఓదార్పుకు మించి ఎక్కువ ఆశించలేం! అంబులెన్స్ పంచాయితీ ఆఫీసు సమీపించింది. అప్పటికే అక్కడ నేను ఎప్పుడూ పట్టించుకోని బంధుమిత్రులు పదిమంది వరకూ ఉన్నారు. వాళ్ళలో ఒకరిద్దరు అంబులెన్స్ దగ్గరకొచ్చి కిందికి దించడానికి ప్రయత్నిస్తున్నారు.

అప్పుడు ముందుకొచ్చాడు...రమేష్!

'ఆగండి...' అంటూ అందరం అతడికేసి చూశాం. 'మాస్టార్ని ఇక్కడ దించొద్దు'. 'ఏ... ఎందుకని?' నా గొంతు వణికింది. కేవలం అనాథ శవాలు మాత్రమే మార్చురీ నుంచో, పంచాయితీ ఆఫీసుల నుంచో శ్మశానానికి చేరుకుంటాయి' అన్నాడు. నాలో... భయం, బాధ, దుఃఖం, కోపం కలగలిసిన నిస్సహాయత. 'మా నాన్న దగ్గర చదువుకున్న వీడు... చివరికి ఆయనను అనాథ శవంలా కూడా సాగనంపకుండా అడ్డుపడుతున్నాడా?' నేనేదో అనబోయేంతలో రామ్మోహన్ వాడిని అడిగాడు 'అయితే ఇప్పుడేమంటావ్?'

'ఆయన నాకు చదువు చెప్పారు. తల్లిదండ్రుల

పట్ల ఎంత బాధ్యత ఉంటుందో, గురువు పట్ల కూడా అంతే బాధ్యత చూపించడం ధర్మం. అందుకే ఆయన పార్థివదేహాన్ని మా ఇంటికి తీసుకెళ్లాలనుకుంటున్నాను.' అక్కడున్న వాళ్ళందరూ వాడికేసి నమ్మలేనట్టు చూశారు. నాకు మాత్రం అదో అద్భుతంలాగే అనిపించింది. అంతకుమించి 'మనిషి మరణించలేదు' అనుకున్నాను. ఎందుకంటే, ఏ రక్తసంబంధమూ లేకుండా శవాన్ని తన ఇంటి నుంచి సాగనంపే మానవత్వం ఎందరికుంటుంది. రమేష్ ఇంటికి చేరుకున్నాం. అప్పటి వరకూ పట్టుమని పదిమంది లేరు. కానీ, శ్మశానానికి బయలుదేరగానే ఊరు ఊరంతా వెనుక నడిచొచ్చింది.

నా స్థితీ, హోదాల కారణంగా వారెవరూ రాలేదు. అది మా నాన్న చేసిన సేవ. టీచర్ అంటే బతుకుని కూడా దిద్దే వాడనీ, విద్యార్థుల్ని సొంత బిడ్డల్లా కాచుకునే వాడనీ, ఆయన పదే పదే చెప్పేవాడు. అలాగే, బతుకు పాఠాల మాస్టారిగా రిటైర్ అయ్యాక కూడా సేవలందించాడు. ఆ ఊరిలో వేలమందికి ఆయన చదువు చెప్పారు. మనిషి బతికుండగా ఇష్టమైన ప్రదేశాలు చూడాలని యాత్రలు చేస్తాడు. కానీ, మరణం సమీపించాక తనకిష్టమైన చోటే తనువు ఆగిపోవాలని ఆశిస్తాడు. అయితే చాలా కొద్దిమందికే ఆ కోరిక తీరుతుంది, తనకత్యంత ఇష్టమైనచోట ముగింపు తీసుకునే అవకాశం లభించింది.

●●●

నాన్న ఆఖరి కోరికను పూర్తి చేసి హైదరాబాద్ తిరిగొచ్చాం. ఆ రాత్రి ప్రమద్వర నా భుజం మీద తలవాల్చి, గుండెలమీద చెయ్యేసింది. ఆ చేతి స్పర్శలో మునుపెన్నడూ లేనంత ఆప్యాయత కనిపించింది. 'ఏమండీ...' 'ఊ...' 'నేను చనిపోతే మీరు నన్ను వదిలి వెళ్ళిపోరుగా! అత్తయ్యగారి పక్కన మామయ్య ఉన్నట్టు మీరూ నా పక్కనే ఉంటారుగా'. ఒకసంఘటన ఎందరికో ఉత్తేజాన్నిస్తుంది. 'నాన్న శవాన్ని అమ్మ దగ్గరకు చేర్చనవసరంలేదన్న' ఆమె, మా ముగింపూ అలాగే ఉండాలని కోరుకుంటోంది. నేను తనచుట్టూ చేతులేసి 'అలాగే' అన్నాను.

ఆ రాత్రి నాకో కలవచ్చింది. అమ్మ నిద్రలేచింది. పక్కనే పడుకుని ఉన్న నాన్నను నిద్రలేపుతోంది. 'ఏమండీ..ఏమండీ...' నాన్నకు మెలకువ వచ్చింది. 'సారీ జానకీ, శాశ్వత నిద్రకదా...త్వరగా మెలకువ రాలేదు'. 'ఫరవాలేదులేండి... ఏదో పక్కనే ఉన్నారు కనుక మిమ్మల్ని పిలవగలిగాను. అదే ఎక్కడో దూరంగా ఉంటే ఏం చేసేదాన్ని. ఇద్దరం ఒక్క చోటే ఉండే అదృష్టం దక్కింది'. 'మనిద్దరం కలిసే ఇకపై మన పిల్లల్ని దీవించొచ్చు' నాన్న ఆనందంగా అన్నాడు. అలా వాళ్ళిద్దరూ పక్కపక్కనే కూర్చుని సంతోషంగా మాట్లాడుకోసాగారు. ఇదే నేను నిద్రలో కలవరిస్తున్నాను. నా భార్య నన్ను లేపి కంటతడి పెట్టుకుంటూ విషయం చెప్పింది. అప్పుడే నా కోరిక కూడా అదేనని నాకూ అర్థమైంది. మనసంతా ఏదో తెలియని ఆనందం. అరవై ఏళ్ళు కలసి జీవించి ఆరేళ్ళుగా దూరమైన ఆ తనువులు... ఒకేచోట మట్టిలో కలసిపోవడం... బిడ్డలు తలచుకుంటే సాధ్యమేనేమో!

✦

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా ఉండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా ఉండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా ఉండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో ఉం డాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో ఉండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. పేరు, పూర్తి చిరు నామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరు నామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

పిల్లలే...!

ఉపాధ్యాయుడు : మీ ఊరిలో పుట్టిన ప్రముఖుల పేర్లు చెప్పు

విద్యార్థి : మా ఊరిలో ప్రముఖులు పుట్టరండీ... అందరూ పిల్లలే పుడతారు.



కూర మాత్రమే

తల్లి : అదేంట్రా సమోసా బయటిదంతా వదిలేసి లోపలి కూర మాత్రం తిన్నావు?

కూతురు : డాక్టర్ గారు బయట పదార్థాలు తినొద్దన్నారమ్మా!



గ్రహం

చింటూ : నీకు ఏ గ్రహం అంటే ఇష్టం?

బంటి: సూర్యుడు

చింటూ : ఎందుకు?

బంటి : వేసవి సెలవులు వచ్చేది సూర్యుడి వల్లే కదా!

శీను : ఉత్తరంపై చిరునామా రాయకుండానే పోస్ట్ బాక్స్‌లో వేశావేం?

రాము : ఎవరికీ తెలీకుండా రహస్యంగా పంపుతున్న ఉత్తరమది?

....

టీచర్ : తుపాను వస్తే ఏమవుతుంది రాము.

విద్యార్థి : బడికి సెలవు వస్తుంది.



సమతూకం

బాలల కథ

అమరావతి నగరంలో శివయ్య అనే వ్యక్తి నాలుగు పాడిపశువుల్ని పెట్టుకుని పాలవ్యాపారం చేస్తూ జీవించసాగాడు. అతని ఇంటికి ఎదురుగా ఉన్న ఇంట్లో వివాహం జరిగింది. ఆ ఇంటి యజమాని శివయ్యని పిలిచి 'మా ఇంట్లో పాయసం మిగిలింది. తీసుకువెళ్ళి నీ పశువులకు కుడితి నీళ్ళలో కలుపు. తీపినీళ్ళు తాగి పశువులు మరిన్ని పాలిస్తాయి' అన్నాడు. శివయ్య అలానే చేశాడు. మరుసటి రోజు తన పశువులు పాలు ఎక్కువ ఇవ్వడం గమనించి ప్రతిదినం బెల్లం కలిపిన నీళ్ళు ఇవ్వాలని అనుకున్నాడు. కిరాణా అంగడి రంగయ్య వద్దకువెళ్ళి 'అయ్యా నా పశువులు తాగే నీళ్ళలో కలిపి తాగించడానికి నాకు ప్రతిరోజూ కిలో బెల్లం కావాలి, దాని వెల ఎంతా?' అన్నాడు శివయ్య .'మనలో మనకి వెల ఎందుకులే, నాకు ప్రతిరోజూ కిలో బెల్లానికి సమతూకంగా పాలుపోసి బెల్లం తీసుకువెళ్ళు' అన్నాడు రంగయ్య'. కానీ, అతడిచ్చేది నాసిరకం బెల్లం. అడిగేది చుక్క నీరు కలవని పాలు. ఆ బెల్లం కన్నా పాల ధర ఎక్కువ. ఇవేమీ, ఆలోచించకుండా..

'సరే' అన్నాడు శివయ్య.

అలా ప్రతిరోజూ పాలుపోసి బెల్లం తీసుకువెళ్ళసాగాడు శివయ్య. ఒకరోజు నగర న్యాయాధికారి నుంచి పిలుపు రావడంతో ఆయన వద్దకు వెళ్ళాడు శివయ్య. అక్కడ న్యాయాధికారితోపాటు రంగయ్య కూడా ఉండటం గమనించిన శివయ్య ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డాడు.

'శివయ్యా నీవు రంగయ్యతో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘించావు. ప్రతిదినం రంగయ్య వద్ద కిలో బెల్లం తీసుకువెళుతూ ప్రతిగా లీటరు పాలే పోస్తున్నావని నీపై ఆరోపణ చేస్తున్నాడు. అతడి బెల్లం విలువతో పోల్చుకుంటే.. నువ్వు పోసే పాల ఖరీదు తక్కువట..! మరో అరలీటరు పాలు పోయాలట. దీనికి నీ సమాధానం ఏమిటి?' అన్నాడు న్యాయాధికారి. 'అయ్య నేను పాలు లీటర్లలో కొలిచి అమ్ముతాను, నావద్ద తూకం వేయడానికి రాళ్ళు ఉండవు. సమతూకమంటే ఆయన కిలో బెల్లమిస్తే.. నేను లీటరు పాలివ్వాలని మాత్రమే అనుకున్నాను. అయినా, నాకు ఇచ్చేది అతడు చూపిస్తున్న నాణ్యమైన బెల్లం కాదయ్యా..! నాసిరకపు బెల్లపు పొడే. అదెలాగు పారవేసే బదులు నాకు ఇస్తున్నాడని అప్పుడే చెప్పాడు. కావాలంటే ఆ బెల్లమెలాంటిదో చూడండి.' అంటూ.. అప్పుడే అతడి దుకాణం నుంచి తెస్తున్న బెల్లం పొట్లం విప్పాడు.. శివయ్య. 'రంగయ్యా ఏమిటిది? బెల్లం పనికిరానిది ఇస్తూ మంచి పాలు పోయలేదంటావా?.. అయినా, సమతూకమంటే కొలతలోనేనా.. విలువలోనూ ఉండొద్దూ..! నీకు వేయిరూపాయలు జరిమానా విధిస్తున్నాను' అన్నాడు న్యాయాధికారి. తన తప్పు తెలుసుకుని డబ్బు చెల్లించాడు రంగయ్య. అప్పటి నుంచీ నిజాయితీగా వ్యాపారం చేయసాగాడు.

- బెల్లంకొండ నాగేశ్వరరావు
nbellamkonda60@gmail.com

చుక్కలు కలపండి

పైచిత్రంలో చుక్కల్ని కలిపితే ఒక బొమ్మ వస్తుంది. ఆ బొమ్మకి అందమైన రంగులు అద్దండి.



లెక్కిద్దాం

పిల్లలూ! పై చిత్రంలో కొన్ని బొమ్మలు వాటి కింద కొన్ని అంకెల్ని ఉంచాం. ఒక్కో వరుసలో మొత్తం ఎన్ని బొమ్మలున్నాయో లెక్కించి కింద ఇచ్చిన అంకెల్లో ఆ సంఖ్య ఎక్కడుందో గుర్తించి సున్నా చుట్టేయండి.

బాల నేస్తాలు

దారితప్పిన పిల్లవాడు (13)

- పి. చంద్రశేఖర ఆజాద్
9246573575

ఓ పార్కులాంటిది కనిపించింది. అక్కడికి వెళ్లాడు. తన ఫోటోని చూసుకుంటున్నాడు.

చాలా తృప్తిగా అనిపించింది. దాన్ని బ్యాగ్‌లో జాగ్రత్తగా దాచుకున్నాడు. 'ఆకలిగా ఉంది.

ఇప్పుడు ఏం చేయాలి? ఎక్కడికి వెళ్లాలి' అనుకున్నాడు. 'ఏమీ తెలియటం లేదు. ఇంటి నుంచి అనవసరంగా వచ్చానా' అనే ఆలోచన వచ్చింది.

'అంతలోనే తను రాసిన ఉత్తరం గుర్తు వచ్చింది. రెండు రోజులకే ఇలా అనుకుంటే ఎలా? అందులోనూ చాలా గొప్పవాడిగా తిరిగి వస్తానన్నాను కదా' అనుకున్నాడు.

'అయినా తన దగ్గర ఇంకా డబ్బులున్నాయి. అవి అయిపోతే అప్పుడు ఆలోచిస్తాను. ముందు రెండు రోజులు ముంబయ్‌ని చూడాలి, అనుకున్నాడు. అటు నుంచి వెళ్లాడు. ఛాట్ అమ్ముతుంటే అక్కడ తింటున్న వారిని చూశాడు. పానీపూరి, ఛాట్ తిన్నాడు. మొదటిసారి ఇలాంటివి తినటం. భీమవరంలో మిరపకాయ బజ్జీలు, చిట్టిగారెలు దొరుకుతాయి. అవి రుచిగా ఉంటాయి.

అమ్మ పండగలప్పుడు గారెలు వండుతుంది. ఎప్పుడన్నా షాపులో వున్నప్పుడు నాన్న బజ్జీలు తెప్పిస్తాడు.

క్రమంగా చీకట్లు ముసురుకుంటున్నాయి.

రాత్రికి ఎక్కడ నిద్రపోవాలో అర్థం కావటం లేదు. తన దగ్గర దుప్పటి లేదు. దిండు లేదు. ఇంటి దగ్గర మంచం, దిండు ఉంటాయి.

నాన్న గదిలో ఏ.సీ. ఉంది. అందులోకి అమ్మ రానివ్వదు. ఫ్యాన్ వేసుకోండి. ఇప్పటి నుంచే ఏ.సీ.లు కావాలా అంటుంది. వేసవి కాలంలో తను రెండు గంటలు ఏ.సీ. వేసుకుంటుంది. అప్పుడు తను బడిలోనో, షాపు దగ్గరో ఉంటాడు.

సెలవుల్లో అయితే రోజూ షాపు దగ్గరే. మధ్యలో కరెంట్ ఉండదు. చెమటలు పడుతుంటాయి. చిరాగ్గా వుంటుంది. ప్లాస్టిక్ విసనకర్రలు ఉంటాయి. వాటితో విసురుకోవాలి.

ఎప్పుడన్నా రజని అమ్మా వాళ్ల గదిలోకి వెళ్లి ఏ.సీ. వేసుకుంటుంది. ఓసారి అమ్మని అడిగాడు. అక్క ఎందుకు ఏ.సీ. వేసుకుంది అని.

'నీకు అక్కతో పోటీ ఎందుకురా? అది పదో తరగతి చదువుతోంది. నోట్స్‌లు రాసుకోవాలి. పాఠాలు చదవాలి. ట్యూషన్‌కి వెళ్లాలి. నాన్నగారు బయట తిరిగి వస్తారు. ఆయన రాత్రిపూట నాలుగు గంటలయినా మంచి నిద్ర పోవాలి. అందుకని నువ్వు వాళ్ల గురించి అడగొద్దు. కరెంట్ బిల్లు ఎంత వస్తుందో నీకు తెలుసా?'

'నువ్వు కూడా ఏ.సీ. వేసుకుంటావు' అన్నాడు.

'అవున్రా... వేసుకుంటాను. నా వయసెంత? నీ వయసెంత? నా చిన్నప్పుడు పంకా కూడా లేదు మా ఇంట్లో. నేను మా అమ్మా నాన్నల్ని అడగలేదు. నువ్వు పెద్దయ్యాక సంపాదించుకుని ఇల్లంతా

పిల్లల సీరియల్

ఏ.సీ.లు పెట్టుకో. అప్పుడు నేను కాదంటానా?' అంది. అవన్నీ గుర్తొస్తున్నాయి.

రైల్వేస్టేషన్లో పిల్లలూ, ముసలివాళ్ళు ఏదో మూల నిద్రపోవటం ఇంతకు ముందు చూసాడు. అలాగే బస్‌స్టాండులో కూడా. అక్కడికి వెళ్దాం అనుకున్నాడు.

అసలు రైలులో ఎంతమంది జనం ఉన్నారో తలుచుకుంటే ఆశ్చర్యం కలిగింది. ప్రతి రెండు నిముషాలకు బండి వస్తోంది. ఎక్కటం. దిగటం కష్టం. బస్‌లు ఎక్కడెక్కడో ఆగుతున్నాయి. బస్‌స్టాండ్ కనిపించటం లేదు.

అందుకని పార్కులో పడుకుందాం అనుకున్నాడు. అసలు ముంబయ్‌లో చెట్లు కనిపించటం లేదు. ఎటు చూసినా ఇళ్లు అందులో పాతవి కొత్తవి ఉన్నాయి. పార్కులో చిన్న చిన్న చెట్లు ఉన్నాయి. అన్నీ ఎండిపోయిన ఆకులు. అక్కడ ఎవరూ శుభ్రం చేయటం లేదు. నానా రకాల చెత్త ఉంది. ఖాళీ సీసాలు కనిపిస్తున్నాయి.

కొంతమంది చిరిగిపోయిన దుప్పట్లు కప్పుకుని పడుకున్నారు. ఇంకొంతమంది కడుపులోకి కాళ్లు ముడుచుకున్నారు. రోజంతా తిరిగి తిరిగి ఉన్నాడు. కాళ్ల నొప్పులుగా ఉన్నాయి. నిద్ర ముంచుకు వస్తోంది. ఓ మూలన బ్యాగ్ కింద పెట్టి, దాన్ని దిండుగా పెట్టుకుని పడుకున్నాడు. అయిదు నిముషాల్లో నిద్ర పట్టేసింది.

•••

'అక్కా నాకు ఒక్కడ్నే నిద్ర పోవాలంటే భయంగా వుంది' అన్నాడు మూర్తి.

'భయం ఎందుకురా?' అంది

'ఇది వరకు అన్నయ్య ఉండేవాడు. రాత్రి నాకు పీడకల వచ్చింది'

'ఏంటిరా అది?' అంది

'అన్నయ్యని పోలీసులు పట్టుకున్నారు. తర్వాత కర్రల్తో రక్తం వచ్చేలా కొడుతున్నారు. అన్నయ్య బిగ్గరగా అరుస్తూ ఏడుస్తున్నాడు. కొట్టొద్దు కొట్టొద్దు అంటున్నాడు' అని ఏడుస్తున్నాడు మూర్తి.

రజనికి కన్నీళ్లు తిరుగుతున్నాయి.

'నువ్వు నా గదిలో పడుకుందువుగాని. అయినా సుధ గురించి మనం బాధ పడుతున్నాం. వాడికి మనమెవరం గుర్తు రాలేదు' అంది బాధగా

'అన్నయ్యని నిజంగా పోలీసులు కొడుతుంటారా?'

'అదేం ఉండదు. నువ్వు ఎక్కువగా సుధ గురించి ఆలోచిస్తే ఇలాంటి కలలే వస్తాయి' అంది. అదే సమయంలో గౌరి పిట్టగోడ దగ్గర జయంతితో మాట్లాడుతోంది.

మీరు సుధ గురించి ఎక్కువ ఆలోచించి మనసు కష్టపెట్టుకోవద్దు' అంది జయంతి.

'ఆలోచించకుండా ఉండటం కుదరటం లేదు వదినగారూ... వాడు చిన్న పిల్లవాడు కాదు. అలా అని పెద్దవాడూ కాదు. ఎన్ని బాధలు పడుతున్నాడో...' అని మాట్లాడలేకపోయింది.

జయంతికి గౌరిని ఎలా ఓదార్చాలో తెలియటం లేదు.

'సరే... నా బాధ ఇప్పటిలో తీరదు. మీ పనులు చూసుకోండి" అని ఇంట్లోకి వచ్చింది.

ఇదివరకటిలా ఆమెకు చీరల మీద కోరిక లేదు. రెండు రోజుల క్రితం చీరలబ్బాయి వస్తే అతని బాకీ తీర్చింది'

'కొత్త రకాలు వచ్చాయి.

కొనకపోయినా చూడండి' అన్నాడు.

చీరలు కొనమని 'కొంతకాలం నువ్వు నా దగ్గరకు రావద్దు. నా మనసు బాగుండలేదు' అంది గౌరి.

• • •

సుధ ముఖం మీద ఎండ చురుక్కుమంటున్నా అలానే పడుకున్నాడు. మెల్లగా పక్కకి తిరిగాడు.

అప్పుడు సూర్యకిరణాలు కళ్ల మీద పడ్డాయి.

బలవంతాన కళ్లు తెరవాలనుకున్నాడు. సాధ్యం కాలేదు. ఒళ్లంతా నొప్పి. మరో పది నిముషాలకు నిద్ర నుంచి కళ్లు తెరిచాడు. ఆకాశం కనిపించింది. కళ్లు నులుముకుంటూ లేచాడు.

తను ఎక్కడ వున్నాడో అర్థంకాలేదు.

అప్పుడు అనుమానం వచ్చింది. పక్కకు చూసాడు. తన బ్యాగ్ కనిపించలేదు. అదిరిపోయాడు. అటూ ఇటూ చూసాడు. ఎక్కడా కనిపించలేదు. తన జేబులు తడుముకున్నాడు.

అప్పుడు సుధ ముఖంలో ఆందోళన కనిపించింది. డబ్బులు లేవు. ఎలా జరిగింది. అంత నిద్ర ఎలా వచ్చింది అనుకున్నాడు.

లీలగా ఏదో గుర్తు వస్తోంది. నిద్రలో ఉన్నప్పుడు ముక్కు దగ్గర ఘాటుగా ఏదో వాసన వచ్చింది. తల విదిలించాలనుకున్నాడు. ముక్కు దగ్గర ఎవరో గుడ్డతో బలంగా నొక్కినట్లు అనిపించింది. ఆ తర్వాత ఏం జరిగిందో అర్థం కాలేదు. ఇప్పుడు మెలకువ వచ్చింది. ఎవరో మత్తు మందు ఇచ్చారు. జేబులన్నీ వెతికి ఉంటారు. రహస్యంగా డబ్బులు దాచుకున్నానని అనుకున్నాడు. దొంగలకి రహస్యం ఏముంటుంది. పోయింది... అంతా పోయింది' అనుకున్నాడు. సమయం ఎంతవుతుందో తెలియదు. ఈ విషయం పోలీసులకి చెబితే అనిపించింది.

'అప్పుడు వాళ్లు అడుగుతారు. మీదే ఊరు? నీకు అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది. ఈ పార్కులో నువ్వు ఎందుకు నిద్రపోయావు అంటే ఏం సమాధానం చెప్పాలి?

నిజం చెప్పమంటూ లాఠీలతో కొడతారు. అప్పుడు అన్నీ చెప్పాలి. నాన్నకి ఫోన్ చేస్తారు. అప్పుడు వస్తాడు. నీకు తగిన శాస్తి జరిగింది అంటాడు. తిడతాడు. కొడతాడు. ఇంటికి వెళ్తే అందరూ నీచంగా చూస్తారు. అంతకంటే అవమానం ఇంకేముంటుంది' అనుకున్నాడు.

కడుపులో ఆకలి కరకరలాడుతోంది.

మెల్లగా లేచాడు. పార్కులో అటూ ఇటూ చూస్తున్నాడు. అప్పుడు ఓ మూల ఏదో మెరిసింది ఎండకి. అక్కడికి వెళ్లాడు. తన బ్యాగ్. ఇక్కడ పారేసారా అనుకుని అది తీసుకుని జిప్ తెరిచాడు.

అందులో ఏ వస్తువూ లేదు.

అన్నీ తీసుకుని దీన్ని మాత్రం ఎందుకు వదిలేసారు అనుకున్నాడు. దు:ఖం వస్తోంది. పెదవులు వణుకుతున్నాయి. మళ్లీ బ్యాగ్‌లో వెతుకుతున్నాడు. ఇంకో రెండు జిప్‌లు తెరిచాడు. చివరగా మిగిలి ఉన్నది తీశాడు.

అప్పుడు కనిపించింది తాజ్ దగ్గర తను తీయించుకున్న ఫోటో!

అప్పుడు నవ్వూ, ఏడుపూ రెండూ ఒకేసారి వచ్చాయి. ఇది ఎందుకు తీసుకుపోలేదు. నాకు గుర్తుగా వదిలాడా ఈ దొంగ ఎవరో చిత్రంగా ఉన్నాడు అనుకున్నాడు. ఆ బ్యాగ్‌ని అక్కడ పారేయాలనిపించింది. తనకంటూ మిగిలింది రెండే. ఒకటి బ్యాగ్... రెండవది ఫోటో... సుధ మనసు దిటవు చేసుకున్నాడు. అక్కడ నుంచి బయటకు నడిచాడు.

'చాయ్. చాయ్' అంటూ ఓ పిల్లవాడు చేతిలో ఫ్లాస్క్ ఇంకోపక్క ప్లాస్టిక్ కప్‌లో అందరినీ అడుగుతున్నాడు. అడిగిన వారికి ఇస్తూ చూసాడు. దూరంలో సుధ కూర్చుని ఉన్నాడు అక్కడికి వెళ్లాడు.

'చాయ్ హోనా సేట్' అన్నాడు

'సేట్' అనగానే సుధ ముఖంలోకి కాంతి వచ్చింది. తను షాపులో కూర్చున్నప్పుడు సేటూ అని పిలిచేవారు. ఇప్పుడు తను ఆవారా కదా. ఈ అబ్బాయి ఇలా ఎందుకు పిలుస్తున్నాడు అని.

'క్యాభయ్' అన్నాడతను మళ్లీ

'డబ్బులు లేవు' అన్నాడు

'పైసానై...' అని ఏమనుకున్నాడో కప్పులో పోసిచ్చాడు' సుధ తాగుతున్నాడు.

'ఘర్‌సే బాగ్ కే ఆయా' అనడిగాడు.

'ఆ... మై తెలుగువాలా' అన్నాడు సుధ

'అచ్చీబాత్. ఆజావ్' అన్నాడు. అతని వెంట సుధ నడిచాడు. ఓ చోట కూర్చోబెట్టి...

'ఇక్కడ ఉండు. మళ్లీ నేను వస్తాను' అని హిందీలో చెప్పాడు. సుధ అక్కడ కూర్చున్నాడు.

'ఇతని పేరు అడిగితే బాగుండేది' అనుకున్నాడు సుధ. మధ్య మధ్యలో చాయ్ పోయించుకోవటానికి వస్తూ చేతులు ఊపుతున్నాడు. రెండు గంటలు దాటింది. అప్పుడు రెండు బన్నులు తీసుకొచ్చాడు.

'ఖావో' అన్నాడు. సుధ ఆబగా తినటం మొదలు పెట్టాడు. అది గొంతు జారక కళ్లల్లో నీరు కదిలింది. అతను సుధ నెత్తి మీద కొట్టి మంచి నీళ్ల బాటిల్ అందించాడు. నీళ్లు తాగి, మళ్లీ మెల్లగా బన్ను తింటూ...

'నామ్... నామ్.. నీ పేరు ఏంటి?' అన్నాడు

'విజయ్.. తేరానామ్...'

'సుధ...' 'అచ్చీబాత్.. హమారా రాజూ భయ్యా... కమింగ్' అనగానే అతనెవరు అన్నట్లు చూసాడు. 'తెలుగూ వాలా...' అన్నాడు.

'రాజు... గుడ్ నేమ్...'

'పేర్లు బాగున్నాయి... నసీబ్ బాగుండలేదు' అన్నాడు. విజయ్‌కి కొంచెం కొంచెం తెలుగు వచ్చు అనుకున్నాడు సుధ.

మళ్లీ ఛాయ్‌లు అందించటంలో పడిపోయాడు. రాజు రానే లేదు. అప్పుడు ఆశ కలిగింది. విజయ్ తనకు ఏదో ఒక పని చూస్తాడని. చీకటి పడ్డాక రాజు వచ్చాడు.

విజయ్, రాజు ఇద్దరికీ సుధ వయసే. ముగ్గురూ బయలుదేరారు. ఓ చోట వ్యాన్ పెట్టుకుని భోజనం అమ్ముతున్నారు.

భోజనం బాగానే వుంది. ఆ తర్వాత అందరూ ఓ పాడుబడిన ఇంటి దగ్గరకు వెళ్లారు.

(ఇంకా ఉంది)

పండమ్మా... పండు..!

అబ్బబ్బ పండు
దానిమ్మ పండు
అమ్మ తెచ్చిన పండమ్మ
భలే కమ్మగా ఉందమ్మ

అబ్బబ్బ పండు
నారింజ పండు
నాన్న ఇచ్చిన పండమ్మ
చాలా రుచి ఉందమ్మ

అబ్బబ్బ పండు
మామిడి పండు
మామ. తెచ్చిన పండమ్మ
మరి తియ్యగా ఉందమ్మ

అబ్బబ్బ పండు
అరటి పండు
అక్క తెచ్చిన పండమ్మ
చక్కని తీపి ఉందమ్మ

అబ్బబ్బ పండు
దానిమ్మ పండు
అమ్మ తెచ్చిన పండమ్మ
భలే కమ్మగా ఉందమ్మ

- కమ్మరి శ్రీనివాస చారి
9177324124

దళారులు కాదు.. దోపిడీ దార్లే..!

భారత దేశంలో పెట్టుబడిదారులు, కార్మికులు ఎలా ఏర్పడ్డారు? ప్రారంభ పెట్టుబడి ఎలా వచ్చింది? స్వాతంత్ర పోరాట కాలంలో వారు నిర్వహించిన పాత్ర ఏమిటి? వలస పాలనకు వ్యతిరేకంగా వారేం చేశారు? స్వాతంత్ర్యానంతరం భారతీయ పెట్టుబడిదారులు వ్యవహరించిన తీరు ఏమిటి? అప్పుడు ఇప్పుడు కార్మిక వర్గాన్ని వారు ఎలా దోపిడీ చేశారు? ఇటువంటి విషయాలు, స్వాతంత్ర్యానికి ముందు, తరువాత అనేక రకాలుగా చర్చలు సాగుతున్నాయి. వాటికి సమాధానంగా 'భారత ఆర్థిక వ్యవస్థ' పేరుతో నాలుగు భాగాల్లో చర్చించటం జరుగుతోందని ఈ పుస్తక ప్రచురణకర్తలు ప్రకటించారు. మొదటి భాగం.. 1947 వరకూ కార్మికుల పరిణామంపై వివరించింది. ఈ రెండవ భాగంలో 1947 వరకూ పెట్టుబడిదార్ల పరిణామం తెలియజేసింది. ఇప్పుడు రెండవ భాగం మనం సమీక్ష చేసుకుందాం.

మొదటి భాగంలో భారతదేశంలో కార్మికవర్గం ఎలా ఏర్పడ్డారో చర్చ జరిగింది. 1947 వరకూ పెట్టుబడి ఎలా వచ్చిందో వివరించింది. పెట్టుబడిదారుడు ఎలా లాభాలు దండుకున్నాడు, ఆదిమ పెట్టుబడిని ఎలా పోగుచేశాడు, ప్రజల పొదుపు వారి దగ్గరకు ఎలా చేరింది సవివరంగా మనకు తెలుపుతుంది. విదేశీ పాలనా కాలంలోనే భారతీయ పెట్టుబడిదారులు తమ ఎదుగుదలను సాధించారు. పారిశ్రామిక రంగంలో పట్టుసాధించారు. అది ఎలా అనే విషయాన్ని ఆసక్తికరంగా, సాధికారికంగా వివరించే పుస్తకమే ఈ 'భారతదేశ ఆర్థిక వ్యవస్థ' వాల్యూమ్ 2.

'భారత పారిశ్రామిక వర్గం ఈ దేశంలో భూమిని ప్రైవేట్ పరం చేయటంతో భూయాజమాన్య వర్గం, అడవిని అమ్మటంతో అటవీ కాంట్రాక్టర్ల వర్గం.. ఇలా అందుకోగలిగిన సమూహాలు తొలిదశలో ప్రారంభమయ్యాయి' 'మార్వాడీలు, భాటియాలు, చెట్టియార్లు, అరోరాలు, భనియాలు, జైనులు ఇలా అప్పటికే వాణిజ్యంలో ఉన్నవారు క్రమంగా పారిశ్రామిక పెట్టుబడిదార్లుగా పరివర్తన ఎలా సాగింది' మన కళ్లకు కడుతుంది.

రచయిత యస్.ఎ. విద్యాసాగర్ ఎంతో శ్రమకోర్చి 150 పుస్తకాలు, అనేక వ్యాసాలు, వెబ్‌సైట్‌లు పరిశీలించి ఈ పుస్తకం రాశారు. అందుకే కచ్చితత్వంతో కూడిన పరిశీలనలు, ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా 1857 నుంచి 1947 వరకు పెట్టుబడిదార్ల చర్యలు ఈ భాగంలో ప్రధానంగా వివరించారు. 394 పేజీలున్న ఈ పుస్తకంలో మూడు అధ్యాయాలు 'పెట్టుబడి', 'వాణిజ్యం', 'జాతీయ ఆర్థికం' అనే విభాగాలు ఉన్నాయి. పెట్టుబడి అనే భాగంలో 13 అధ్యాయాలు ఉన్నాయి. ప్రధానంగా దేశంలో 1) పారిశ్రామిక వర్గం తయారీ 2) తేయాకు తోటలు 3) ఖనిజాలు 4) వస్త్ర పరిశ్రమ 5) జనపనార పరిశ్రమ 6) ఇనుము-ఉక్కు పరిశ్రమ 7) పంచదార పరిశ్రమ 8) కాగితం పరిశ్రమ 9) రసాయన పరిశ్రమ 10) ఆర్థిక వనరులు 11) రవాణా సమాచారం 12) జాయింట్ స్టాక్ కంపెనీలు.. ఇవి ఈ పుస్తకంలో వివరించబడ్డ విషయాలు. భారతదేశంలోని పెట్టుబడిదారీ వ్యవస్థ ఇటు కార్మికుల శ్రమనూ, అటు ప్రభుత్వ నిధులను, ప్రజల పొదుపు నిల్వలను ఉపయోగించుకొని ఎలా బలిసిందో మన కళ్లకు కడుతుంది. దేశభక్తి పేరుతో సాగిన అనేక వాదనలను అంకెలతో తుత్తునియలు చేశారు. అధికార మార్పిడి అనంతరం భారత పాలకవర్గం వర్గ స్వభావాన్ని అంచనా కట్టే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా మూడు స్రవంతులుగా భారత కమ్యూనిస్టు ఉద్యమంలో వాదనలు జరిగాయి. భారతదేశ పాలకవర్గం జాతీయ పెట్టుబడిదార్లని సిపిఐ చెప్పింది.. అంటే దేశభక్తి కలిగిన సామ్రాజ్య వాదులతోనూ, గ్రామీణ భూస్వాములతోనూ సంబంధంలేని వారని ఉద్దేశం. భారతదేశ పాలకవర్గం బడా పెట్టుబడిదార్లని సిపిఎం తేల్చిచెప్పింది. అటు విదేశీ పెట్టుబడిదార్లతోనూ ఇటు గ్రామీణ భూస్వామ్య వర్గంతోనూ మిలాఖత్తు అయ్యేవారని తేల్చింది. కాగా, భారత పాలకవర్గం దళారీ పెట్టుబడిదార్లని నక్సలైట్ ఉద్యమం వాదించింది. భారత పెట్టుబడిదార్లకు స్వయంశక్తి లేదని విదేశీ పెట్టుబడులకు ఏజెంట్లు మాత్రమేనని వాదించింది. ఈ మూడు వాదనలలో ఏది సరైనదో తేల్చుకోవటాని ఈ పుస్తకం దారి చూపుతుంది. ఇదే అంశాలపై గతంలో అనేక పుస్తకాలు వచ్చినా శ్రమజీవుల దృష్టితో, ఆధారాలతోనూ విద్యాసాగర్ మనకందించారు.

- భవిష్య

పుస్తకం : భారత ఆర్థిక వ్యవస్థ

మూలం : ఎస్.ఎ. విద్యాసాగర్

పేజీలు : 394, ధర : 300/-

ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ,

విశాలాంధ్ర బుక్ హౌస్, విజయవాడ,

నవ తెలంగాణ బుక్ హౌస్ హైదరాబాద్,

నవ చైతన్య బుక్ హౌస్, హైదరాబాద్



పుస్తకం : కవితాస్త్రాలయ

సంకలనం

పేజీలు : 268, ధర : 500/-.

ప్రతులకు : భువనవిజయం, మెల్‌బోర్న్ (పోస్ట్), బ్లాక్‌బోర్న్ నార్త్, వి.ఐ.సి. 3130, ఆస్ట్రేలియా

Email: contact@telugumalli.com



పుస్తకం : సర్వజ్ఞ వచనాలు

మూలం : బి. శంకర, ఆర్. శేషశాస్త్రి

అనువాదం : గుత్తి చంద్రశేఖర్ రెడ్డి

పేజీలు : 154, ధర : 300/-

ప్రతులకు :శ్రీ గుత్తి చంద్రశేఖర రెడ్డి, ఫ్లాట్ నెం.15, ఫస్ట్ ఫేజ్, జయప్రకాశ్ నగర్, మియాపూర్, హైదరాబాద్ - 500050,

ఫోన్ : 9177945559

పుస్తకం : పోతనామాత్యకింకరుడు

మూలం : బి. శంకర, ఆర్. శేషశాస్త్రి

అనువాదం : గుత్తి చంద్రశేఖర్ రెడ్డి

పేజీలు : 123, ధర : 60/-

ప్రతులకు :శ్రీ గుత్తి చంద్రశేఖర రెడ్డి, ఫ్లాట్ నెం.15, ఫస్ట్ ఫేజ్, జయప్రకాశ్ నగర్, మియాపూర్, హైదరాబాద్ - 500050,

ఫోన్ : 9177945559

కవిత్వం

కండ్ల(న్నె) పొర



మనసుకు
మూర్ఖపు తెరలతో అజ్ఞానపు
గంతలు కట్టుకున్నప్పుడు..
కండ్లకు
కామపు పొరలు
అనాచారమై చుట్టుకున్నప్పుడు..
కన్నెపొర..
శీల ప్రాధాన్య 'గణనాంశమే'..!
మూల్యం లేని 'అమూల్య విషయమే'..!

వస్తువుకు..
తరుగు లెక్కించడం ఆమోదమే.
ఆచారం పేరుతో
అంగనను అంగడి సరుకు చేసి
కన్యత్వాన్ని
ధ్రువీకరించడం పైశాచిక కృత్యమే.

అర్థం లేని భ్రమల
నాల్గు ఎర్రని రక్తపు చుక్కలు
మూడుముళ్ళ బంధాన్ని
పచ్చదనంలేని అడవిలా
చేస్తుంది

పొరలు తెరల మందాన్ని
నిర్ణయించలేని
మగవాడి బుద్ధివక్రతని
రక్తస్రావమెట్లా కొలుస్తుంది ?

స్త్రీయ అవయవ
నిర్మాణమే సరిగా తెల్వనప్పుడు
ఆడవారి అనాటమీ
రహస్యాలు ఎలా తెలుస్తాయి ?

'హైమనో ప్లాస్టీ' మళ్ళీ
కన్నెపొరలను పునర్నిర్మిస్తుందేమో..!
త్రికరణ శుద్ధి లేని
మనసుపొరల్నెలా తొలగిస్తుంది ?

సంస్కారం..
ధరించిన ఖరీదైన దుస్తులపై
అతికించే బార్ కోడ్ లేబుల్లైనప్పుడు
అపోహపు తెరలు..
వాటికవే తొలగిపోవడం
అత్యాశే !

- అశోక్ అవారి
9000576581

కనులపాట పాడెనని

నాలుగు దేహాలు సంచరించే చోట
ఏదో ఒకరాగం లయబద్ధంగా మూల్గుతుంది
రికార్డైన ట్రాక్‌కు అనుగుణంగా
ఆకలికేకల్ని శృతికలిపి
ఎత్తుతూ.. దించుతూ..
పాటని పసిపాపలా ఆడిస్తూ ఆడుకుంటుంది

అంధత్వం అక్కడ బ్రెయిలీ లిపిపైకి
పారదర్శకంగా పారుతూ
ఒక జీవితానికి సరిపడా వెలుగును
అనునిత్యం తడుముకుంటుంది
చిల్లర వెతుక్కోడం ఎరుగని బతుకు

గొంతుచిరిగినా పర్లేదని
బాధగాథల మిశ్రమాన్ని
గమకాల ప్రవాహంలో అంతర్లీనంగా పార్లిస్తుంది

అతడి చేతిమైకు ఊతకర్ర
దేహగాత్రం జీవగర్ర

చూపు లేకపోతేనేమి
అతడు పాటవెంటే నడుస్తాడు
కడుపు నిండకపోతేనేమి
కంటిచెమ్మె కదులుతాడు

ఆ శ్రావ్యమైన గేయాల్లో కానరాని గాయాలెన్నో
దిగుడుబావిలాంటి కనుగుంతల్లో
దాగివున్న లోయలెన్నో
మన వాలెట్‌లో దాచుకున్న మనసుకు
చెవులు తగిలించి ఒక్కసారి విందాం
అతడు పాడుతున్నది తన కనులపాటే...

- బంగార్రాజు కంఠ
8500350464

క్యాస్టింగ్ కౌచ్

తారల తళుకుబెళుకులన్నీ
తామరాకుపై నీటి బొట్టులే...
మనీ జ్వాలల్లో
దిక్కూదివాణం లేని బతుకులే..
శీతాకాలపు ఉదయాలను..
వర్షాకాలపు సాయంత్రాలను..
ఎండాకాలం మధ్యాహ్నాల్ని..
ఆధిపత్యపు పోరు నుంచి
అరువడిగి ఆస్వాదించాల్సిందే..
రంగుల ప్రపంచపు మూల్యాంకనంలో
అన్నీ ఎర్ర గీతల హాహాకారాలే..
మనస్సుని తాకట్టు పెట్టి..
వయసుకు వాటాలేసి..
అంతరాత్మను ఏటీఎంలా వాడుకునే వాళ్లే...

విలాసాల దాహానికి
నిన్ను శకలాలను చేసి..
నీదొక నిస్సిగ్గు బతుకంటూ..
నీవొక నిర్లజ్జ సరుకువంటూ...
మాటల తూటాలతో
గేలి చేసి..
గాలి వార్తల గోడలు కట్టి...
బతికున్న శవాన్ని జేసి
సమాధి కట్టేస్తారు... !

ఐదారడుగుల నీ దేహానికి
రెండు అర ముక్కలు తగిలించి
వికృత నవ్వులతికించి...
దొంగ కెమేరా కళ్ల కరవాలాల
ప్రశ్నలకు...
నలిగిన దుప్పట్ల మడతల్లోంచి
కాగితప్పూల నవ్వులే సమాధానాలే కదా..!
దిండు గుండెల్లో
వెచ్చగా జారి ఆరిన
కన్నీటి చారికలే గుర్తులే కదా...!
నీ చూపుడు వేలు అడిగే
ఒక్క ఛాన్స్ విలువ
కొన్ని పక్కలపై నీ దేహం
గీసిన రంగుల చుక్కల ముగ్గే కదా...!

ఔను
నీ నీడ పై నీ కన్నీటి పై..
క్యాట్ వాక్ చేసే నీచుల పీచమణచడానికి..
నువ్వు అణుజ్వాలవై నిత్యం రగలాలి...
అర్ధాంతరంగా ఖాళీ ఐన నీ ఉనికిని..
ఆక్టోపస్సులా అనుక్షణం విస్తరించాలి..
కరెన్సీ కోరలకు కకావికలమైన నీ శకలాలను ఏరి
నీకై, నీవై..,
గట్టి గవాక్షం కట్టుకోవాలి..
పైకి అందంగా నవ్వే విషపుష్పాలను
పుక్కిట పట్టి, మొండి వీపులపై..
రౌద్రతాండవం చేసి
శూన్యంలోకి విసిరేయాలి..
క్యాస్టింగ్ కౌచ్ కేటుగాళ్ల చూపుల ప్రశ్నపత్రాన్ని
నీ చెప్పుల నిప్పుల కింద కాల్చి తగలెయ్యాలి...!"

-అమూల్యచందు కప్పగంతు
9059824800

పదవికాసం 134

కూర్పు : రావెళ్ల

ఆధారాలు

అడ్డం

1. బాలచంద్రుడు (4)
3. అతి పేదవాడు (4)
7. రోజు (2)
8. మత్తు (3)
9. అశ్వత్థ వృక్షం (2)
12. కొత్తవైన (3)
13. వెల్లువ (3)
17. పటిష్టత అటు నుంచి (2)
18. ఆకాశం (3)
19. పసిబిడ్డ కుడి నుంచి (2)
22. కొడుకు (4)
23. గ్రామ పెద్ద (4)

1		2		✿	3	4		5
	✿		✿	6	✿		✿	
7		✿	8			✿	9	
	✿	10	✿		✿	11	✿	
✿	12			✿	13			✿
14	✿		✿	15	✿		✿	16
17		✿	18			✿	19	
	✿	20	✿		✿	21	✿	
22				✿	23			

నిలువు

1. నిదానంగా (4)
2. నూరు (2)
4. నామధేయం తిరగబడింది (2)
5. పరి విధాలు (4)
6. స్త్రీ (3)
10. చాలా బాధ (3)
11. ఒంటె పిల్ల (3)
14. దృఢత్వం (4)
15. నోరు (3)
16. ఉబలాటం కింది నుంచి (4)
20. ఆలకించు (2)
21. గంధం తీసే రాయి (2)

అ ఆ ఇ ఈ

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

1 2 3
4 5 6
7 8 9

గతవారం జవాబులు

6	5	2	4	8	3	1	9	7
4	9	1	7	6	5	3	2	8
3	7	8	2	1	9	5	6	4
1	4	9	8	5	7	6	3	2
2	3	7	6	9	4	8	5	1
8	6	5	3	2	1	7	4	9
9	2	6	5	7	8	4	1	3
7	1	4	9	3	6	2	8	5
5	8	3	1	4	2	9	7	6

1 క	న్న	2 త	ల్లి	✿	3 అం	4 గీ	ర	5 స
మ్మ	✿	ట్లు	✿	6 మ	✿	రె	✿	రి
7 ద	ర్పం	✿	8 గు	హా	లు	✿	9 కా	య
నం	✿	10 మం	✿	లు	✿	11 క	✿	గు
✿	12 కం	డు	వా	✿	13 గు	ళి	క	✿
14 డు	✿	వా	✿	15 త	✿	క	✿	16 ప
17 వా	టా	✿	18 క	ప్పె	క్కు	✿	19 సి	రి
ని	✿	20 ఆ	✿	ట	✿	21 నిం	✿	హా
22 ప	21 గ	బ	ట్టు	✿	23 మం	ద	హా	సం

ఓట్స్ బిస్కెట్లు

కావాల్సినవి :

ఖర్జూరం : ఒక కప్పు (గింజలు తీసి సన్నగా తరగాలి), పంచదార : ఒక కప్పు, నీళ్ళు : ముప్పావు కప్పు, వెన్న : అరకప్పు, పంచదార : అర కప్పు, మైదా : ఒకటిన్నర కప్పు, బేకింగ్ సోడా : పావు కప్పు, ఓట్స్ : ఒకటింపావు కప్పు, ఉప్పు : అరకప్పు.



తయారీ :

ఓవెన్‌ను 175 లేక 350 డిగ్రీలో వేడి చేయాలి. ఖర్జూరం ముక్కలు, పంచదార అరకప్పు నీళ్ళు కలిపి చిన్న మంటపై ఉడకనివ్వాలి. చిక్కగా మెత్తటి మిశ్రమం అయ్యే వరకూ ఒక 15 నిమిషాలు పాటు ఉడకనిచ్చి దించేసి పక్కన పెట్టుకోవాలి. పంచదార, వెన్నని మెత్తగా క్రీంలాగా తయారు చేసుకోవాలి. మైదా, బేకింగ్‌సోడా, ఉప్పు, కూడా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఓట్స్ 3 లేక 4 స్పూన్లు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఆ మిశ్రమం చఫాతీ పిండిలాగా తయారు చేసి నానపెట్టి, తీసిన తర్వాత చపాతీలాగా గుండ్రంగా వత్తుకోవాలి. ఇప్పుడు దీన్ని కుకీస్‌లాగా కట్ చేసుకొని ఒక షీటుపై పెట్టుకోవాలి. తర్వాత వాటిపై ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న ఖర్జూరపు మిశ్రమాన్ని వేసుకోవాలి. తర్వాత ఒవెన్‌లో పెట్టి 15 నిమిషాలు బేక్ చేస్తే కుకీస్ రెడీ.

రుచి

జీడిపప్పు బిస్కెట్లు

కావల్సినవి :

మైదా: రెండు కప్పులు, జీడిపప్పు : 125 గ్రా, వెన్న : వంద గ్రా, బాదం పొడి : పావుకప్పు, బేకింగ్ సోడా : అర చెంచా, పాలు : మూడు చెంచాలు, పంచదార పొడి : కప్పున్నర, ఉప్పు : చిటికెడు, సోడా : నాలుగు చుక్కలు

తయారీ :

జీడిపప్పును మిక్సీలో వేసి పొడి చేయాలి. అందులో మైదా బాదంపొడి, బేకింగ్ సోడా, పంచదార పొడి, వెన్న, వేసి బాగా కలపాలి. గట్టిగా అయితే పాలు పోసుకోవచ్చు. దీన్ని చిన్న చిన్న ఉండలు చేసుకుని నచ్చిన ఆకారాల్లో కట్ చేసుకోవాలి. తర్వాత ఓవెన్ ట్రేలో పెట్టి ఇరవై ఐదు నిమిషాలు బేక్ చేయాలి. గాలి చొరపడని డబ్బాలో పెడితే ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

కొబ్బరి బిస్కెట్లు

కావల్సినవి :

పచ్చికొబ్బరి చిప్పలు : నాలుగు, మైదా : అరకేజీ, పంచదార : అరకేజీ, యాలకులు : ఆరు, నూనె : వేయించడానికి సరిపడా

తయారీ :

ముందుగా కొబ్బరిని తురిమి పెట్టుకోవాలి. తర్వాత అందులో పంచదార కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని నాలుగైదు గంటలపాటు నానబెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో మైదాపిండి కలుపుకోవాలి. నీళ్ళు పోయకుండా పంచదార, కొబ్బరి కలిపి, తగినంత మైదా, యాలకుల పొడి కలుపుకోవాలి. ఈ పిండిని పూరీల్లాగా వత్తుకుని బిస్కెట్లులాగా కట్ చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాత్రలో నూనె వేసి వేడయ్యాక బిస్కెట్లను అందులో వేసి డీప్ ఫ్రై చేసుకోవాలి. అంతే కొబ్బరి బిస్కట్లు రెడీ...

బొమ్మల కథ

మేఘాన్ని పట్టుకొచ్చి...

'క్లౌడీ డే' యానిమేషన్ షార్ట్‌ఫిల్మ్... పిల్లల చిత్రాలు ఊహలతో, ఆశ్చర్యాలతో నిండి ఉంటాయి. అలాంటిదే ఇది. ఓ ఊరు తీవ్రమైన కరువులో ఉంటుంది. నీటి చుక్క రాలదక్కడ. ఊళ్లోని ఒకడు తెగించి మబ్బుల్ని పట్టుకొచ్చి పంపు మిషన్‌లో వేసి అందరికీ నీళ్లిస్తుంటాడు. వాడి సాహసం ఎంతవరకు వెళ్లిందనే సరదా కథ ఇది. కమెలియా చబానె, అడ్రియన్ ఫ్లాంక్వర్ట్, ఎమెరిక్ మాల్వాట్, బెంజమిన్ టుస్సో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఏడు నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రం మనిషి అత్యాశకు ఫలితమేంటో చూపిస్తుంది.

సుచిత్రం

కలువ మనసు

'ఇందీవరం' తెలుగు లఘుచిత్రం... ఓ వీధిబాల జీవితం చుట్టుతా కథ నడుస్తుంది. తండ్రిని చిన్నప్పుడే తల్లిని అప్పుడే కోల్పోయి వీధినపడిన చిన్నారుల్ని అక్కున చేర్చుకుంటాడు ఓ తోపుడు బండి వ్యాపారి. కానీ, కొన్నిరోజులకే ఆయన కూడా చనిపోతాడు. ఆ తర్వాత పిల్లలిద్దరిలో పెద్దదైన అమ్మాయి తమ్ముడి బాధ్యతనెలా భుజానికేసుకుంది.. ఊహించని

విధంగా కొంత డబ్బు అందడం.. దాన్నేం చేయాలనే సంఘర్షణ.. చివరకు ఏమైంది..? ఇదే కథనం. నేపథ్య గీతంలో కథాంశం వినిపిస్తుంది. రమాదేవి ఇరగవరపు స్క్రీన్‌ప్లేలో సాయితేజ దర్శకత్వం వహించారు. జశ్విక, ఆద్యా ఆర్నవ్ నటనతో ఆకట్టుకుంటారు. రవిశంకర్ కంఠమనేని చిత్రాన్ని నిర్మించారు. యూట్యూబ్ చానెల్ 'తెలుగువన్'లో 17 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రాన్ని చూడొచ్చు. నల్ల కలువలాంటి మనస్సున్న అమ్మాయి కథ ఇది.

మనలోని సంగీత నది...

సంగీతికా..!

'యిరుమా'ని న్యూఏజ్ పియానిస్ట్‌గా సంగీత ప్రపంచం అభివర్ణిస్తుంది. కొత్త శైలిలో పియానో సంగీతాన్ని అందించిన మోడ్రనిస్ట్‌ల్లో యిరిమా పేరే ముందు వినిపిస్తుంది. లీ రుమా అసలు పేరు. దక్షిణ కొరియాకు చెందిన ఈ సంగీతకారుడు ఐదేళ్లకే పియానో నేర్చుకున్నాడు. పదేళ్ల వయస్సులో లండన్ వచ్చి తన సంగీత విద్యను మెరుగుపర్చుకున్నాడు. తొలి ఆల్బమ్ 'ఫస్ట్ లవ్' (2001)తోనే సంచలనం సృష్టించాడు. 'రివర్ ఫ్లోస్ ఇన్ యూ', 'లవ్ హర్ట్స్', 'కిస్ ది రైన్', 'మే బీ' అతడికి పేరు తెచ్చిన మాస్టర్‌పీసెస్. అతడి పియానో స్వరాల్ని వింటుంటే మనలోకి ఏదో సంగీత నది ప్రవహిస్తున్నట్టే ఉంటుంది. మృదువుగా ఉండే సంగీత శైలితో విరహాన్ని, భగ్న ప్రేమను ఒంపుతుంటాడు. అందుకే, యువ హృదయాలకు అతడి సంగీతం బాధ రగిల్చే, సేదనూ తీర్చేదైంది. యూట్యూబ్ ఇతర మాధ్యమాల్లో అతడి సంగీతం అందుబాటులో ఉంది.

పీచు మిఠాయే...!

పీచు మిఠాయి ఒక్క తినడానికేనా..! కళకళలోనూ పూసపూసగా దాన్ని వాడేయొచ్చు. మనీలా మిఠాయి మ్యూజియంలో దానితో ఓ ఫారెస్ట్ సెట్ వేశారు. మరోచోట ఎల్ఈడీ లైట్లు సెట్ చేసి గెలాక్సీ క్యాండీని అలంకరించారు. పీచు మిఠాయి జుట్టు విదేశాల్లో ఓ ఫ్యాషన్. రకరకాల పూలగా, బొమ్మలుగా పుల్లకు పట్టించడం ఓ ప్యాషన్. పీచు మిఠాయి రంగులో రూపులో దుస్తులు, పూలు, పెయింటింగ్‌లు.. కాటన్ క్యాండీని ఇన్ని రకాలుగా రుచి చూపించొచ్చని కళాకారులు, సృజనకారులు బండేసుకుని వచ్చేశారు. ఇక్కడ వాటిని చూసి.. వీలైతే అక్కడ మళ్లీ రుచి చూసి ఆనందించండి.





ఇగ్లూ లాంటి..!

మంచుతో గడ్డకట్టుకుపోయిన ఖండం అంటార్కిటికా. మనిషి మనుగడకు పెను సవాల్ ఆ చలి లోకం. కానీ, అంటార్కిటికా మీద ఎన్నో పరిశోధనలు ఎలా జరుగుతున్నాయి..? ఎక్స్పెడిషన్ల వార్తలు, ప్రపంచ రికార్డు సాహసకృత్యాలు అక్కడ ఎలా నమోదవుతున్నాయి? అసలక్కడ మనుషులెలా ఉండగలుగుతున్నారంటే.. ఈ బేస్‌స్టేషన్‌ల వల్లే. వీటిని అత్యాధునిక ఇగ్లూల్లాంటివే అనుకోవచ్చు. పెర్మాఫ్రాస్ట్ ప్రభావం నుంచి తట్టుకునేలా, చలి లోపలికి వ్యాపించకుండా ప్రత్యేకంగా నేలకు తగలకుండా వీటి నిర్మాణాలుంటాయి. నిత్యావసరాల నుంచి ప్రతిదీ మిగతా ప్రపంచం నుంచే తేవాలి. దాదాపు నలభైకి పైగా దేశాలు ఇక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకున్నాయి. మిగతా మిత్ర దేశాల నుంచి వేలాది మంది అక్కడకొచ్చి నెలలపాటు తమ పరిశోధనలు, ప్రయోగాలు నిర్వహిస్తుంటారు. వీరు ఐదు వేలమందికి పైమాటే. అక్కడున్న మనదేశ బేస్‌స్టేషన్ పేరు 'భారతి'. మనం 'దక్షిణ గంగోత్రి', 'మైత్రి' క్యాంపుల్ని కూడా నిర్వహించాం. ఫిన్‌ల్యాండ్‌వారి 'అబో', అమెరికాకు చెందిన 'అముండ్సెన్‌స్కాట్ దక్షిణ ధృవం'. పోలెండ్‌కు చెందిన 'ఆర్టోవిస్కీ', జపాన్ 'అసుకా'.. ఇలా వాటి పేర్లు ఉంటాయి. చూడ్డానికి ఏవో ఇతర గ్రహాల్లో స్థావరాల్లా ఇవి కనిపిస్తున్నాయి కదండీ.